తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గడ్డం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

గురువారం

03 అక్టోబర్ 2024

సంపుటి : 02

సంచిక : 113

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## మూసీ బాధితులకు అండగా బీజేపీ పోరాటం

- నేటి నుంచే కార్యాచరణ ఉంటుంది
- మూసీ బాధితులను పరామర్శించిన కిషన్ రెడ్డి

హైదరాబాద్,

హైడ్రా, మూసీ కూల్చివేతల విషయంలో బీజేపీ కార్యచరణ గురువారం ప్రకటిస్తామని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. మూసీ సుందరీకరణలో భాగంగా నిర్వాసితులయ్యే బాధితులను ఆదుకునేందుకు తమ పోరాటం ఉంటుందని ఆయన తెలిపారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో బుధవారం కిషన్ రెడ్డి పర్యటించారు. ఆయన వెంట బిజెపి నేత మురళీధర్ రావు తదితరులు ఉన్నారు.

-మిగతా 2 లో



## నేటి నుంచి ఫ్యామిలీ కార్డుల సర్వే

- డీజీటల్ హెల్త్ కార్డు ప్రొఫైల్ రూపకల్పన
- 238 ప్రాంతాల్లో నేటి నుంచి పైలట్ సర్వే
- నేడు ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,

కుటుంబ డిజిటల్ హెల్త్ కార్డు ప్రొఫైల్ రూపకల్పన ప్రక్రియను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్నది. ఈ మేరకు డిజిటల్ హెల్త్ కార్డును అమల్లోకి తీసుకుని

-మిగతా 2 లో



## ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛ భారత్

- ప్రజలు ఇందులో విరివిగా పాల్గొనాలి
- స్వచ్ఛభారత్ స్ఫూర్తిని బలోపేతం చేద్దాం
- దేశంలో స్వచ్ఛత అభియన్ కు పదేళ్లు పూర్తి..
- అమృత పథకాన్ని శ్రీకారం
- విద్యార్థులతో కలిసి స్వచ్ఛభారత్‌లో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ

జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాఠశాల విద్యార్థులతో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ప్రజలు సైతం పాల్గొనాలని

-మిగతా 2 లో



## సమంత విడాకులకు కేటీఆర్ కారణం

- సినిమావాళ్లకు డ్రగ్స్ అలవాటు చేసిన ఘనుడు
- కేటీఆర్‌కు హీరోయిన్ల జీవితాలతో ఆడుకోవడం అలవాటు
- సినీ ఇండస్ట్రీలో ఉన్న అందరికీ తెలుసు
- మంత్రి కొండా సురేఖ సంచలన ఆరోపణలు

హైదరాబాద్,

అక్కినేని హీరో నాగచైతన్య, హీరోయిన్ సమంత విడిపోవడానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆరే కారణమని మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్‌కు హీరోయిన్ల

-మిగతా 2 లో



## 4నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు

- నేడు అంకురార్పణకు ఏర్పాట్లు
- పట్టు వస్త్రాలు సమర్పించనున్న సిఎం చంద్రబాబు

తిరుపతి,

శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 4 నుంచి 12వ తేదీ వరకూ 9 రోజుల పాటు వేడుకగా జరగనున్నాయి. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని ఇఒ శ్యామలరావు తెలిపారు. ఈ నేపథ్యంలో బ్రహ్మోత్సవాలకు గురువారం అంకురార్పణ జరగనుంది. బ్రహ్మోత్సవాల ప్రారంభం రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలను సమర్పించనున్నారు. బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లను తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు చేస్తున్నారు. ఎలాంటి

-మిగతా 2 లో



## గాంధీ సేవలు మరువలేం

- మహాత్ముడికి రాష్ట్రపతి ముర్ము,ప్రధాని మోడీ నివాళులు

న్యూఢిల్లీ

జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని మోడీ ఆయనకు నివాళులర్పించారు. బుధవారం ఉదయం రాజ్‌ఘాట్ వద్దకు వెళ్లి మహాత్ముడికి అంజలి

-మిగతా 2 లో

## మూసీ లూటో..ఢిల్లీమే బాటో

- హైడ్రాను నడిపిస్తున్నదే రాహుల్ గాంధీ
- డబ్బుల కోసంమే మూసీ సుందరీకరణ
- మీడియాతో చిట్‌చాట్‌లో కేటీఆర్ విమర్శలు





హైదరాబాద్

రాష్ట్రంలో హైడ్రా బుల్డోజర్ల కూల్చివేతల వెనుక ఆ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ ఉన్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. "రాష్ట్రంలో

-మిగతా 2 లో

## శ్రీవారిని దర్శించుకున్న పవన్ కళ్యాణ్



- అనంతరం ప్రాయశ్చిత్త దీక్ష విరమణ
- వేదాశీర్వచనం చేసిన పండితులు
- కూతుళ్లతో కలిసి తిరుమల శ్రీవారి దర్శనం
- చిన్నకూతురుతో డిక్లరేషన్ ఇచ్చిన పవన్

తిరుమల,

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వ్యవహారంపై ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన పవన్... దీక్ష విరమణ కోసం

-మిగతా 2 లో

## ముడా కేసులో ఈడీ దూకుడు

- సామాజిక కార్యకర్త స్నేమమయికి నోటీసులు
- నేడు స్టేట్‌మెంట్ రికార్డుకు రావాలని పిలుపు

బెంగళూరు,

మైసూర్ అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ కుంభకోణం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వేగం పెంచింది. ఈ కేసుకు సంబంధించి కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పై ఫిర్యాదు చేసిన సామాజిక కార్యకర్త స్నేహమయి కృష్ణకు ఈడీ బుధవారంనాడు సమన్లు జారీ చేసింది. స్టేట్‌మెంట్ రికార్డు చేసేందుకు అక్టోబర్ 3వ తేదీ ఉదయం 11 గంటలకు తమ కార్యాలయానికి రావాలని

-మిగతా 2 లో

తరంగాలు జాతీయ దిన పత్రిక RNI. TELTEL/2022/83463 Tharangalu Daily News Paper

# సమంత విడాకులకు కేటీఆర్ కారణం

(మొదటి తరువాయి)

జీవితాలతో ఆడుకోవడం అలవాటని.. వారికి డ్రగ్స్ అలవాటు చేసింది ఆయనేనని ఆరోపించారు. బాపూఘాట్ లో గాంధీ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మీడియాతో మాట్లాడుతూ.. 'కేటీఆర్ కు తల్లి అక్క, చెల్లి లేరా. హీరోయిన్ల జీవితాలతో కేటీఆర్ ఆడుకున్నారు. మత్తుపదార్థాలు అలవాటు చేశారు. వాళ్ల ఫోన్లు ట్యాప్ చేశారు. చాలా మంది హీరోయిన్లు త్వరగా పెళ్లిళ్లు చేసుకుని సినిమా ఇండస్ట్రీ నుంచి తప్పుకోవడానికి ఆయనే కారణం. ఆయన డ్రగ్స్‌కు అలవాటుపడి వాళ్లకూ అలవాటు చేశారు. రేవ్ పార్టీలు చేసుకుని వాళ్లని బ్లాక్ మెయిల్ చేశారు. ఈ విషయం సినీ ఇండస్ట్రీలో ఉన్న అందరికీ తెలుసు. బీఆర్ఎస్ దొంగ ఏడుపులు మాకవసరం లేదు. హరీశ్ రావు మనస్సున మనిషిగా స్పందించారు. నాపై ట్రోలింగ్ జరిగినప్పుడు ఎందుకు స్పందించలేదు. మంత్రి సీతక్క, మేయర్ గద్వాల విజయలక్ష్మిపై అసభ్యకర పోస్టులు పెట్టారు. ఐదేళ్లు బీఆర్ఎస్‌లో పనిచేశా.. నా వ్యక్తిత్వం అందరికీ తెలుసు. అసభ్యకరంగా పోస్టులు పెట్టినవారిపై ఫిర్యాదు చేశాం. రాజకీయ విలువలు దిగజారిపోయాయి. ప్రభుత్వం తప్పు చేస్తే ఎత్తిచూపాలి. వ్యక్తిత్వం దెబ్బతీసేలా ప్రవర్తించవద్దు. దుబాయి నుంచి నాలుగు సోషల్ మీడియా అకౌంట్లతో నాపై ఫేక్ పోస్టులు పెడుతున్నారు'అని సురేఖ అన్నారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా తాను మెదక్ వెళ్లినప్పుడు.. చేనేత కార్మికుల సమస్యలను చెబుతూ.. బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు గౌరవ సూచకంగా తనకు ఒక నూలు దండ వేస్తే.. దాన్ని బీఆర్ఎస్ సోషల్ మీడియా అసభ్యకరంగా ట్రోల్ చేసిందంటూ మంత్రి కొండా సురేఖ కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈ ట్రోలింగ్ చూసి గడిచిన రెండ్రోజులుగా తనకు అన్నం సహించడం లేదని, నిద్ర పట్టట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. కేటీఆర్, హరీశ్‌రావు ఇంట్లో ఆడవాళ్లపైనా ఇలాంటి ట్రోలింగ్ చేస్తే వారికెలా ఉంటుందని ప్రశ్నించారు. రఘునందన్‌రావు తనకు సోదర సమానుడని, ఆయన తనకు ఫోన్ చేసి బాధపడ్డారని వెల్లడించారు. తనపై అసభ్యకరంగా పెట్టిన పోస్టులో డీపీ హరీశ్‌రావుది ఉందన్నారు. తనపైన జరిగిన ట్రోలింగ్‌కు హరీశ్, కేటీఆర్‌లు క్షమాపణ చెప్పాలన్నారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా ద్వారా ఇకపైన ఇలా ట్రోలింగ్‌లు చేస్తే క్షమించేది లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు.. కేటీఆర్ బట్టలు విప్పించి బజారున ఉరికిస్తరని హెచ్చరించారు. తనపై అసభ్యకరంగా పెట్టిన పోస్టుపైన సైబర్ క్రైమ్‌లో ఫిర్యాదు చేశామని, సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికీ తీసుకెళ్లామని చెప్పారు. కాగా.. మీడియా సమావేశం ముగిసేలోపు సురేఖ పలుమార్లు భావోద్వేగానికి గురై కంటతడి పెట్టుకున్నారు. ఇటు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్ స్పందిస్తూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ నేతలపైన సోషల్ మీడియా ద్వారా బీఆర్ఎస్ నేతలు దాడులు చేస్తున్నారని, ఈ వర్గాలు కన్నెర్ర చేస్తే వారెక్కడుంటారని ప్రశ్నించారు. సురేఖపై పోస్టులను కేటీఆర్ ఎందుకు ఖండించలేదని నిలదీశారు. కాగా, కొండా సురేఖపై ట్రోలింగ్‌లను నిరసిస్తూ తెలంగాణ భవన్ ముట్టడికి కాంగ్రెస్ ఇచ్చిన పిలుపు ఉద్రిక్తతకు దారి తీసింది. తెలంగాణ భవన్ వద్ద దిష్టిబొమ్మ దహనం చేసేందుకు యత్నించిన కాంగ్రెస్ కార్యకర్తలను బీఆర్ఎస్ నేతలు అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది పోలీసులు ఇరు వర్గాలను చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. అయితే కొండా సురేఖపై అసభ్యకర పోస్టులు పెట్టడాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఖండించారు. మహిళలపై గౌరవించాలని హితవుపలికార

# ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛ భారత్

(మొదటి తరువాయి)

ఈసందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. 'నేను, నా యువ స్నేహితులతో కలిసి స్వచ్ఛత అభియాన్‌లో భాగమయ్యాను. మీరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరుకుంటున్నాను. ఈ చొరవ స్వచ్ఛభారత్ స్ఫూర్తిని మరింత బలోపేతం చేస్తుంది' అని మోదీ తన ఎక్స్‌లో పేర్కొన్నారు. ఇక, ప్రధాని మోదీ పిలుపుమేరకు పలువురు రాజకీయ నాయకులు స్వచ్ఛ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, కిషన్‌రెడ్డి, రాజీవ్‌రంజన్, ముఖేశ్ మాండవీయతో పాటు యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తదితరులు పాల్గొన్నారు. 2014 అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా ప్రధాని మోదీ 'స్వచ్ఛ్ భారత్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం మరుగుదొడ్ల నిర్మాణం, పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యం. స్వచ్ఛభారత్ కార్యక్రమం విజయవంతమవడానికి కోట్లమంది భారతీయులే కారణమని ప్రధాని నరేంద్రమోదీ పేర్కొన్నారు. అందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ వంతుగా ఈ బృహత్తర కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. ప్రజలు ఎక్కువగా తమంతతాముగా పాల్గొన్నప్పుడే ఈ కార్యక్రమం విజయవంతం అవుతుందని అన్నారు. దేశం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటోందని, కానీ వాటిని చూసి మనమెప్పుడూ పారిపోలేదు. ధైర్యంగా ముందుకు సాగుతున్నాం, వాటిని అధిగమించేందుకు ప్రయత్నిస్తున్నాం. వెయ్యి మంది మహాత్మాగాంధీలు, లక్ష మంది నరేంద్రమోదీలు, అన్ని రాష్ట్రల సీఎంలు, ప్రభుత్వాలు వచ్చినా.. స్వచ్ఛ్‌ఇండియా సాకారం కాలేకపోయేది. కానీ కోట్ల మంది భారతీయుల వల్ల అది సాధ్యపడిందని అన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే కార్యక్రమం ముందుకు సాగుతుందని అన్నారు. స్వచ్ఛభారత్ ఉద్యమం వల్ల సమాజంలో సానుకూలమైన పోటీ వాతావరణం నెలకొందని అంటూ అది స్వచ్ఛ ర్యాంకులను చూస్తే తెలుస్తోంది. ఈ ఉద్యమం కోసం ప్రజలు ఎంత కృషి చేశారో అర్థమవుతోంది. దేశమంతా క్లీన్ ఇండియా ప్రచార కార్యక్రమాన్ని స్వాగతించింది. ఎవరూ అభ్యంతరం చెప్పలేదు. నేడు ఇది సామాన్యుడి ప్రచార కార్యక్రమని మోదీ పేర్కొన్నారు. స్వచ్ఛభారత్ కల సాకారం కావడానికి వెయ్యి మంది మహాత్మా గాంధీలు, లక్ష మంది నరేంద్ర మోదీలు సరిపోరని, ఇది ప్రజా ఉద్యమమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారత్ ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నదని, అంతమాత్రాన మనం వాటి నుంచి దూరంగా పారిపోమని మోదీ స్పష్టంచేశారు. సవాళ్లకు ఎదురొడ్డి నిలిచి, వాటిని అధిగమిస్తామని ఆయన అన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ వల్ల ఓ సానుకూల పోటీ దేశంలో నెలకొని ఉన్నదని చెప్పారు. కొందరు ఇప్పటికీ స్వచ్ఛభారత్ ను హేళన చేస్తున్నారని ప్రధాని నరేంద్ర మోడీ వాపోయారు. స్వచ్ఛ భారత్ ప్రభుత్వ కల కాదు? దేశ ప్రజల కల కావాలన్నారు. తనకు పూర్తి విశ్వాసం ఉందని.. అనుకున్నది సాధిస్తామన్నారు. మహిళలకు ఉన్నంత సంస్కారం పురుషులకు లేకుండా పోతుందని.. బహిర్భూమి విషయంలో పురుషుల ప్రవర్తనే దీనికి నిదర్శనమన్నారు. స్వచ్ఛతను సరిగ్గా అర్థం చేసుకోలేకపోతున్నారని అన్నారు. అందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ వంతుగా ఈ బృహత్తర కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. స్వచ్ఛతకు ర్యాంకులు కేటాయించడం వల్ల సంస్థలు పోటీ పడి మరీ పరిసరాల పరిశుభ్రత కోసం పాటుపడుతున్నారని కొనియాడారు. స్వచ్ఛ భారత్ అభియాన్‌ను ప్రారంభించినపుడు చాలా మంది విమర్శించారు. ఇప్పుడు దాని ఫలితాలు ఏంటో స్పష్టంగా కనిపిస్తున్నాయి అని మోదీ అన్నారు. ఈ మిషన్‌లో మీడియా పాత్రను కూడా ఈ సందర్భంగా మోదీ ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి ముందు గాంధీ జయంతి సందర్భంగా రాజ్‌ఘాట్‌లో మహాత్మునికి నివాళులర్పించారు.

## శ్రీవారిని దర్శించుకున్న పవన్ కళ్యాణ్

(మొదటి తరువాయి)

తిరుమలకు వచ్చారు. మంగళవారం కాలిబాటన తిరుమలకు వచ్చిన ఉపముఖ్యమంత్రి బుధవారం ఉదయం స్వామివారిని దర్శించుకున్నారు. తన ఇద్దరు కుమార్తెలతో కలిసి మహాద్వారం గుండా ఆలయంలోకి పవన్ ప్రవేశించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద ఆయనకు టీటీడీ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం తన ఇద్దరు కుమార్తెలతో కలిసి పవన్ శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనం సమయంలో వారాహి డిక్లరేషన్ బుక్‌ను స్వామి వారి పాదాల వద్ద ఉంచి ఆశీస్సులు పొందారు. ఆ పుస్తకాన్ని చేత పట్టుకొని ఆలయం వెలుపల మీడియాకు ప్రత్యేకంగా చూపించారు. సనాతన ధర్మానికి సంబంధించిన అంశాలతో బుక్‌ను రూపొందించినట్లు సమాచారం. గురువారం వారాహి సభలో పుస్తకంలోని అంశాలను ప్రజలకు డిప్యూటీ సీఎం తెలియజేయనున్నారు. దర్శనం తర్వాత అన్నదానం కేంద్రం వద్దకు చేరుకున్నారు. అన్నప్రసాదంలో అన్నప్రసాదాన్ని పవన్ స్వీకరించారు. అన్నదానంలో తనిఖీలు ముగించి అక్కడి నుంచి గాయత్రి నిలయానికి పవన్ కళ్యాణ్ బయలుదేరి వెళ్లారు. కాగా.. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పెద్ద కూతురు ఆధ్య, కుమారుడు అఖిరా నందన్ తరచూ మీడియా ముందుకు రావడంతో వారిద్దరూ అందరికీ సుపరిచితమే. అయితే పవన్ తన చిన్న కుమార్తె పలీనా అంజని కొణిదెలను మాత్రం తొలిసారి మీడియా ముందుకు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా పలీనా అంజని తిరుమల శ్రీవారి దర్శనానికి డిక్లరేషన్ ఇచ్చారు. పలీనాతో డిక్లరేషన్ పత్రాలపై పవన్ సంతకాలు చేయించారు. టీటీడీ ఉద్యోగులు తీసుకువచ్చిన డిక్లరేషన్ పత్రాలపై సంతకాలు చేశారు. అయితే పలీనా అంజని మైనర్ అయినందున తండ్రిగా పవన్ కళ్యాణ్ కూడా ఆ పత్రాలపై సంతకాలు చేశారు. మరోవైపు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటనలో మీడియాపై టీటీడీ ఆంక్షలు విధించింది. ఆలయం వద్ద గొల్లమండపంకే మీడియాను పరిమితం చేసింది. పవన్ కళ్యాణ్ ఆలయం వెలుపలకి వచ్చిన సమయంలోనూ మీడియాను బయటకు రాకుండా టీటీడీ అధికారులు అడ్డుకున్నారు. అటు అన్నదాన సముదాయంలోకి మీడియాకు నో ఎంట్రీ విధించారు. ఈ క్రమంలో టీటీడీ, భద్రతా సిబ్బంది తీరుకు నిరసనగా **మీడియా ప్రతినిధులు ఆందోళనకు దిగారు...**

## ముడా కేసులో ఈడీ దూకుడు

(మొదటి తరువాయి)




ందులో పేర్కొంది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్యపై సెప్టెంబర్ 30న పోలీస్ ఎఫ్ఐఆర్‌తో సమానమైన ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్‌ఫర్మేషన్ రిపోర్ట్ ను ఈడీ నమోదు చేసింది. తన భార్యకు 14 స్థలాలను 'ముడా' కేటాయించడంలో అవకతవకలు జరిగాయన్న అరోపణలను సిద్ధరామయ్య ఎదుర్కొంటున్నారు. లోకాయుక్త పోలీసులు సెప్టెంబర్ 27న సిద్ధరామయ్య, ఆయన భార్య పార్వతి, బావమరిది మల్లికార్జున స్వామి, దేవరాజ్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. దేవరాజ్ నుంచే భూములను మల్లికార్జున స్వామి కొనుగోలు చేసి పార్వతికి గిఫ్ట్‌గా ఇచ్చారని ఆరోపణలున్నాయి. దీనికి ముందు, సిద్ధరామయ్యపై విచారణకు గవర్నర్ అనుమతి మంజూరు చేయడాన్ని ప్రత్యేక కోర్టు సమర్థించింది. కాగా, తనకు సోదరుడు గిఫ్ట్‌గా ఇచ్చిన భూముల విషయాన్ని రాజకీయం చేసి తన భర్తను అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్నారని సిద్ధరామయ్య భార్య ఆవేదనకు గురయ్యారు. 14 స్థలాలను తిరిగి ముడాకు ఇచ్చివేస్తున్నట్టు ప్రకటించారు. దీనిపై సిద్ధరామయ్య స్పందిస్తూ, రాజకీయాలతో సంబంధం లేని తన భార్య తీవ్ర మానసిక సంక్షోభానికి గురయ్యారని, భూములను తిరిగి ఇచ్చివేయాలని ఆమె నిర్ణయించడం తనకు ఆశ్చర్యం కలిగించినప్పటికీ ఆమె నిర్ణయాన్ని గౌరవిస్తున్నానని అన్నారు. ఈడీతో సహా ఎవరినైనా సరే తాను చట్టబద్ధంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు.

## నేటి నుంచి ఫ్యామిలీ కార్డుల సర్వే

(మొదటి తరువాయి)

రాబోతున్నది. ఎలాంటి భేదాలు లేకుండా ప్రజలందరికీ హెల్త కార్డుల వివరాలు పొందు పర్చనుంది. ఈ మేరకు గురువారం పైలెట్ ప్రాజెక్ట్‌ను సిఎం రేవంత్ ప్రారంభిస్తారు. మరోవైపే ఈ అంశంపై చర్చించిన ఒవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రతి కుటుంబానికి హెల్త్ ప్రొఫైల్ రూపొందించి, ప్రత్యేక నంబరుతో స్మార్ట్ కార్డులివ్వనున్నట్లు తెలిపారు. ఇందుకోసం ఈ నెల 3 నుంచి 7వ తేదీ వరకు 119 నియోజకవర్గాల్లోని 238 ప్రాంతాల్లో పైలట్ సర్వే నిర్వహిస్తున్నారు. పైలట్ ప్రాజెక్టును సీఎం రేవంత్ రెడ్డి గురువారం ప్రారంభిస్తారు. అత్యంత ప్రాముఖ్యం కలిగిన ఈ కార్డుల కోసం పొరపాట్లకు తావు లేకుండా వివరాలు నమోదు చేయించాలని కలెక్టర్లను ఇప్పటికే ఆదేశించారు. నియోజకవర్గంలో ఒక పట్టణ, ఒక గ్రామీణ ప్రాంతాన్ని ఎంచుకుని ఎన్యుమరేషన్ చేపడతారు.. ఒకవేళ పూర్తిగా అర్బన్ ప్రాంతమైతే రెండు వార్డులు/డివిజన్లు ఎంచుకుంటారు. ప్రతి నియోజకవర్గానికి ఆర్డీవో స్థాయి, జోనల్ కమిషనర్ స్థాయి అధికారులను, మండలానికైతే ఒక తహసీల్దారును ప్రత్యేకాధికారులుగా నియమించారు. కుటుంబసభ్యుల వివరాల నమోదు, మార్పుచేర్పుల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందుకు అనుగుణంగా డిజిటల్ సర్వేకు అధికారులు రంగం సిద్ధం చేశారు.

## మూసీ బాధితులకు అండగా బీజేపీ పోరాటం

(మొదటి తరువాయి)

అంబర్‌పేట్, అసెంబ్లీ, ముసారాంబాగ్, అంబేడ్కర్ నగర్, తులసి నగర్ మీదుగా కృష్ణానగర్ వరకూ బస్తీలను సందర్శించారు. కేంద్రమంత్రి స్వయంగా వెళ్లి నిర్వాసిత కుటుంబాల బాధలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మూసీ నిర్వాసితులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎదుట తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఇళ్లు కోల్పోతే రోడ్డున పడే పరిస్థితి వస్తుందంటూ కిషన్ రెడ్డి ఎదుట కన్నీటి పర్యంతం అయ్యారు. సారూ.. మీరే దిక్కంటూ బోరున విలపించారు. ఏళ్లుగా ఇక్కడే ఉంటున్నామని, తమను ఇక్కడ్నుంచి పంపించవద్దంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో డబ్బులు ఖర్చు చేసి ఇళ్లు కట్టుకున్నామని చెప్పారు. ఇలాంటి పరిస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదని అన్నారు. తమను ఆదుకునేందుకు ముందుకు రావాలిని కోరారు. అయితే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బాధితులను ఓదార్చారు. ఇళ్లు కూల్చే పరిస్థితి వస్తే తానే అడ్డుగా నిలబడి కాపాడతానని ఆయన వారికి హామీ ఇచ్చారు. ఎవరూ అధైర్య పడొద్దని, మీ అందరికీ బీజేపీ తోడుగా ఉంటుందని భరోసా కల్పించారు. పేదలకు అండగా ఉండటం కోసమే మేము చేపట్టేబోయే భవిష్యత్తు ప్రణాళిక ఉంటుంది. ఈసారి మేము ఏదీ చెప్పి చేయం. హైడ్రా కూల్చివేతలపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ ఏం మాట్లాడుతున్నారో ఆయనకే తెలియదని కిషన్ రెడ్డి అన్నారు. ఇళ్ల కూల్చివేతలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారు.

## 4నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు

(మొదటి తరువాయి)

అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 4 వేల మంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నారు. రవాణా నిమిత్తం ఆర్‌టిసి 1200 బస్సులను ఏర్పాటు చేసింది. బెంగళూరు, చెన్నై, విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్ సుదూర ప్రాంతాల నుంచి యాత్రికులు వచ్చేందుకు ఆర్‌టిసి సేవలందించనుంది. ప్రతి నిమిషానికి ఓ బస్సు తిరుమలకు వెళ్లేలా ఆర్‌టిసి ఆర్ఎం చెంగల్‌రెడ్డి చర్యలు తీసుకున్నారు. బ్రహ్మోత్సవాల తొలిరోజు అక్టోబర్ 4న ధ్వజారోహణం, 8న గరుడసేవ, 9న స్వర్ణరథం, 11న రథోత్సవం, 12న చక్రస్నానం నిర్వహించనున్నారు. ప్రతి రోజూ ఉదయం 8 గంటలకు, సాయంత్రం 7 గంటలకు వాహన సేవలు తిరుమాడవీధుల్లో ప్రారంభమవుతాయి. ÷–రహ్మోత్సవాలను పురస్కరించుకుని కొండపైకి వచ్చే వాహనాలపై ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించారు. అక్టోబర్ 7వ తేదీ రాత్రి 11 గంటల నుంచి అక్టోబర్ 8వ తేదీ అర్ధరాత్రి వరకు ద్విచక్ర వాహనాల రాకపోకలపై నిషేధం విధిస్తారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా టిటిడి.. ప్రత్యేక దర్శనాలు, విఐపి బ్రేక్ దర్శనాలను రద్దు చేయనుంది..

## మూసీ లూటో..ఢిల్లీమే బాటో

(మొదటి తరువాయి)

కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నది మూసీ బ్యూటిఫికేషన్ కాదు, లూటిఫికేషన్. రూ.16 వేల కోట్ల ప్రాజెక్టును రూ.1.5లక్షలకు పెంచారు. ఇప్పటి వరకు డీపీఆరే పూర్తి కాలేదు. సర్వే చేపట్టలేదు. పునరావాసంపై విధానపరమైన నిర్ణయం తీసుకోలేదు. రాత్రికి రాత్రి మూసీ పరివాహక ప్రాంత పేదలను బలవంతంగా తరలిస్తున్నారు" అని విమర్శించారు. బీజేపీ బుల్డోజర్ రాజ్ నడిపిస్తున్నదని ఇతర రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో విమర్శిస్తున్న రాహుల్‌గాంధీ, ఆ పార్టీ అధికారంలో ఉన్న తెలంగాణలో హైడ్రా విధ్వంసంపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. "కేవలం డబ్బు కోసమే మూసీ ప్రక్షాళన చేపట్టారు. కాంగ్రెస్‌కు నోట్ల కట్టలు కావాలి కానీ.. బాధితుల కష్టాలు పట్టవు. దేశంలో అతిపెద్ద నమామి గంగే ప్రాజెక్టు ప్రక్షాళనకు కిలోమీటర్‌కు రూ.17 కోట్లు వ్యయం అవుతుంటే, మూసీకి కిలోమీటర్‌కు రూ.2,700 కోట్లు ఖర్చు చేస్తామంటున్నారు. ఇది స్కాం కాక మరేమవుతుంది" అని కేటీఆర్ ప్రశ్నించారు. మూసీ ప్రాజెక్ట్ సుందరీకరణ చేయాలని తమ హయాంలోనే నిర్ణయించినప్పటికీ, పేదల ఇండ్లు కూల్చి చేయాలనుకోలేదని పేర్కొన్నారు.

## గాంధీ సేవలు మరువలేం

(మొదటి తరువాయి)

ఘటించారు. అంతకుముందు సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ప్రధాని ఆయనకు నివాళులర్పించారు. "సత్యం, సామరస్యం, సమానత్వం అనే సిద్ధాంతాలతోనే బాపూజీ జీవితం గడిచింది. ఆయన ఆదర్శాలు దేశ ప్రజలకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తాయి" అని గాంధీజీని గుర్తుచేసుకున్నారు. ఆయనతో పాటు పలువురు ప్రముఖులు రాజ్‌ఘాట్ వద్ద జాతిపితకు నివాళులర్పించారు. ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్కర్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా, ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిశి తదితరులు మహాత్ముడి సేవలను స్మరించుకున్నారు.

## మహాత్మాగాంధీ జయంతి వేడుకలు
# ఘనంగా నిర్వహించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి





**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ జాతిపిత మహాత్మా గాంధీ 155వ, జయంతి సందర్భంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -బి ఎల్ ఆర్ కాంగ్రెస్ నాయకులతో కలసి గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం కాలినడకన వెళ్లి పట్టణంలోని గాంధీ విగ్రానికి డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ , మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారు, పలు స్వచ్ఛంధ సంస్థలు, కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ తో కలసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నేను నా మిర్యాలగూడలో నిర్వహిస్తున్న ప్లాస్టిక్ కవర్స్ నియంత్రణ కార్యక్రమంలో భాగంగా కంపోస్టబుల్ కవర్స్ ప్రారంభించారు.అనంతరం నాయకులు అందరితో మిర్యాలగూడ నియోజకవర్గంలో బుధవారం నుంచి ప్లాస్టిక్ కవర్స్ నియంత్రణ కి కృషి చేస్తామని, కంపోస్టబుల్ కవర్స్ మాత్రమే వాడుతామని ప్రమాణం చేయించడం జరిగింది. అనంతరం స్వచ్ఛ మిర్యాలగూడ కార్యక్రమాన్ని ప్రారంభించి పట్టణంలోని రోడ్లను శు భ్రం చేసారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఏరియా ఆసుపత్రిలో డాక్టర్స్ తో కలసి గాంధీ చిత్ర పటానికి నివాళులు అర్పించి కంపోస్టబుల్ కవర్స్ ప్రారంభించారు.అనంతరం ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్త దాన శిబిరంలో పాల్గొని రక్త దాతలను అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. సత్యా గ్రహమే ఆయుధంగా , అహింసా మార్గంలో పోరాడి మన దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మన జాతి పిత మహాత్మా గాంధీ 155వ జయంతి





సందర్భంగా వారి ఆశీర్వాదాలతో , వారి ఆదర్శంగా బుధవారం మన మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్లాస్టిక్ కవర్స్ నియంత్రణ ప్రారంభించడం,లిస్వచ్ఛ మిర్యాలగూడ కార్యక్రమం నిర్వహించడం చాలా గర్వంగ, చాలా సంతోషంగా ఉందన్నారు. నా లక్ష్యం ఒక్కటే మీరు అందరూ ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, నా ఈ పదవీకాలం పూర్తయ్యే సరికి మిర్యాలగూడ నియోజకవర్గం పారిశు ద్ధ్యంలో గానీ, పర్యావరణ పరిరక్షణలో గానీ, ప్రభుత్వ విద్యా, వైద్యంలో గానీ సంవృద్ధి చెందాలి, మార్పు తీసుకొని రావాలి అని నేను బలంగా సంకల్పించాను. అదే ఉద్దేశంతో నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా గత కొంత కాలంగా మొక్కలు నాటడం గానీ, స్వచ్ఛ ధనం - పచ్చదనం కార్యక్రమం గానీ, ప్రభుత్వ విద్యా సంస్థలు, వైద్య శాలలు ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం గానీ, ప్లాస్టిక్ కవర్స్ నియంత్రణ గానీ ఇలా పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంధని అన్నారు. అలాగే ప్లాస్టిక్ కవర్స్ నియంత్రణ పూర్తిగా విజయవంతం కావాలి అంటే ప్లాస్టిక్ కవర్స్ స్థానంలో భూమిలో సులువుగా కరిగిపోయే ఎటువంటి హానీ కలిగించని కంపోస్టబుల్ కవర్స్ వాడకాన్ని పెంచాలి. అందుకుగాను మన మిర్యాలగూడ నియోజకవర్గంలో ఉన్న స్వచ్ఛంధ సంస్థల వారు ముందుకు వచ్చి కంపోస్టబుల్ కవర్స్ ఉచితంగా ప్రజలకు అందించి వారికి అవగాహన కల్పించాలని కోరారు. మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాలలో, పట్టణంలోని వార్డులలో అక్కడి నాయకులు స్వచ్ఛంధ సంస్థల ద్వారా స్వచ్ఛ మిర్యాలగూడ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంధని అన్నారు.నా లక్ష్యం నెరవేరాలని అంటే కేవలం నేను ఒక్కడిని మాత్రమే సంకల్పిస్తే సరిపోదు మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలందరు భాగస్వామ్యులు కావాలి. ప్రతిఒక్కరూ బాధ్యతగా భావించాలి అన్నారు. మిర్యాలగూడ ప్రజల్లో ఐకమత్యం పెంపొందించాలి , కుల, మత, ప్రాంతీయ విబేధాలు లేకుండా మేము అంతా ఒక్కటే అనే ఉద్దేశంతో ప్రతిఒక్కరూ కలసి మెలసి నడవాలి అలాంటి వాతావరణాన్ని మిర్యాలగూడలో పెంపొందించాలి అనే లక్ష్యంతో నేను నా మిర్యాలగూడలి అనే పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తూ.. స్వచ్ఛంధ సంస్థలను, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల వారిని, ఒక్కటి చేసే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు...ఐకమత్యంతో కూడిన మంచి సమాజాన్ని నిర్మించేందుకు నాతో ఇక్కడికి వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతిఒక్కరికీ పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు .

## కాంగ్రెస్ కార్యకర్తల ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకల



**తరంగాలుప్రతినిధిజఫర్గడ్ :**

మండల కేంద్రంలో గాంధీ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బిక్షపతి గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రఖ్యాత స్వతంత్ర కార్యకర్త, భారతదేశంలోని బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా భారతదేశం యొక్క స్వాతంత్ర పోరాటాలలో ముఖ్యమైన పాత్ర పోషించిన శక్తివంతమైన రాజకీయ నాయకుడిగా దేశ పితామహుడిగా పరిగణించబడ్డ గొప్ప వ్యక్తి అనీ భారతదేశంలోని పేద ప్రజలను మెరుగుపరిచిన మహెూన్నత్తుడు అనీ దేశ స్వాతంత్రం కోసం చాలమందిని ప్రభావితం చేసినా గొప్ప వ్యక్తి , అహింస అతని భావజాలం అని అన్నారు .ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ తాటికాయల రాజేందర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సేవదల్ నాయకులు డాక్టర్ మామిడాల సోమనారాయణ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నీలం రాజయ్య టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చవనబోయిన సోమనర్సయ్య,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కుల్ల రాజు తోట శంకర్ మామిడి సీనయ్య తోట రమేష్ , అశోక్ ఎండి దస్తగిరి బుడిగే లక్ష్మీనారాయణ జిల్లా, మండల. ముఖ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**తరంగాలు ప్రతినిధి జఫర్గడ్ :**



మండల కేంద్రం లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని గాంధీజీకి పూలమాలలు సమర్పించి ఫ్రూట్స్ పంచి పెట్టినారు. ఈ కార్యక్రమం లో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు రేవురు రమేష్, చిట్టిమల్ల కృష్ణమూర్తి, టౌన్ అధ్యక్షులు అంచూరి యుగంధర్, దామిశెట్టి రామయ్య, ఇమ్మడి అశోక్, పాలకుర్తి రాజయ్య,దొడ్డరాజ్ కుమార్, గందే సోమన్న, బోనగిరి శ్రవణ్ కుమార్, దామిశెట్టి సోమేశ్వర్, బజ్జూరి మణికాంత్ బెల్దే హరి శంకర్, బజ్జూరిసంతోష్, బజ్జూరి సుధీర్, అంచూరి శ్రీనివాస్, పట్టూరి శ్రీధర్, బజ్జూర్ రాజు ,తదితరులు పాల్గొన్నారు

## గాంధీ జయంతి నుంచి ప్లాస్టిక్ కవర్స్ కనిపిస్తే కఠిన చర్యలు తప్పవు...

-ఎమ్మెల్యే -బి ఎల్ ఆర్



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గత కొద్ది రోజుల క్రితం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి - బి ఎల్ ఆర్ నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణ కోసం ప్రకటించిన ప్లాస్టిక్ కవర్స్ నియంత్రణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్లాస్టిక్ కవర్స్ మ్యానిఫ్యాక్చరింగ్ కంపనీ యాజమాన్యం మరియు ప్లాస్టిక్ కవర్స్ హెూల్ సేల్ రిటైల్ స్లెల్లెర్స్ తో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ కవర్స్ నియంత్రణ పూర్తిగా నియంత్రించాలి అంటే మీ పాత్ర చాలా కీలకం.హానికలిగించే కవర్స్ వాడకం తగ్గలి అంటే వాటి అమ్మకం తగ్గించాలి అలాగే వాటి స్థానంలో పర్యావరణానికి హాని కలగకుండా భూమిలో సులువుగా కరిగిపోయే కంపోస్టబుల్ కవర్లు తయారీని, అమకాలు చేయడం వలన పూర్తిగా హానికలిగించే ప్లాస్టిక్ కవర్స్ కి చెక్ పెట్టగలం అని సూచించారు.అలాగే అక్టోబర్ 02 గాంధీ జయంతి నుంచి మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్లాస్టిక్ కవర్ల అమ్మకాలు ఎక్కడ జరిగినా వరిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.అక్టోబర్ 02 వ తేది నుంచి మిర్యాలగూడ నియోజకవర్గంలో కేవలం కంపోస్టబుల్ కవర్స్ మాత్రమే కనిపించాలి. హాని కలిగించే ప్లాస్టిక్ కవర్స్ ఏ వ్యాపారి అమ్మినా కొన్నా వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కుల వివక్షతను అంతం చేయడమే కెవిపిఎస్ లక్ష్యం

-కెవిపిఎస్ నూతన మండల అధ్యక్షుడిగా వేర్పుల మహేష్



**తరంగాలు న్యూస్ తొర్రూర్...**



దేశంలో కుల వివక్షతను అంతం చేయడమే కెవిపిఎస్ లక్ష్యమని కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి డొనక దర్గయ్య అన్నారు. బుధవారం కెవిపిఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తొర్రూర్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నూతన మండల అధ్యక్షుడు వేర్పుల మహేష్ ఆధ్వర్యంలో సంగం జెండా ను ఆవిష్కరించడం జరిగినది. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సంఘం జిల్లా సహాయకార్యదర్శి డొనుక దర్గయ్య పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ.... కెవిపిఎస్ తొర్రూరు మండల అధ్యక్షుడిగా వేర్పుల మహేష్ ను ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు. భారతదేశంలో దళితుల పట్ల వివక్షత చెబుతున్నారని, కుల వివక్షతకు వ్యతిరేకంగా కెవిపిఎస్ 1998 అక్టోబర్ 2న ఏర్పడింది అప్పటినుంచి కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడుతున్న ఏకైక సంఘం కుల వివక్షత వ్యతిరేకత పోరాటాల సంఘం అని వారు ఈ సందర్భంగా కొనియాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని సైకిల్ యాత్ర చేసి దాని ద్వారా ఎస్సీ సబ్ ప్లాన్ సాధించామని వారు అన్నారు. కులాంతర వివాహాలు చేసుకున్న వారికి బహుమతిగా 2,50,000 కి పెంచేందుకు కృషిచేసిన సంఘం కెవిపిఎస్ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంగళపల్లి ప్రతాప్, వెంకన్న, బాలాజీ, నరేష్, శేఖర్, రమేష్, వీరన్న, రాజు,రవి, తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో గాంధీ జయంతి



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో గ్రామ పంచాయతీలలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గాంధీజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల ప్రజా పరిషత్ ఆత్మకూరు(ఎం) కార్యాలయంలో గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి వేడుకలు జరుపబడినవి. ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో జె రాములు నాయక్, కార్యాలయ సూపరింటెండెంట్ ఎల్మినేటి లోకేశ్వర్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది మరియు ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.తిమ్మాపురం గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ ఏపీఓ గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలు ఆర్థికంగా పటుత్వం సాధించినప్పుడే దేశం ఆర్థికంగా అభివృద్ధి పథంలో పయనిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ బోడిగే రమేష్ గౌడ్, టీఏ దంతూరి శ్రీశైలం గౌడ్, ఏఫ్ఏ ఎన్ రవిందర్ రెడ్డి, వీబీకే ఎన్ సరిత, ఆశాకార్యకర్త ఆర్ రజిత, గ్రామ పంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శి స్వామి, అఖిలపక్ష నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల గుర్తింపు కోసం గ్రామ సభ





**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని గ్రామాల్లో వచ్చే ఆర్థిక సంవత్సరానికి గాను ఉపాధి హామీ పనులను గుర్తింపు కోసం గ్రామ సభలు ఏర్పాటు చేసి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అనంతరం ఎస్సీ ఎస్టీ కుటుంబాలు, సన్న చిన్నకారు కుటుంబాలకు చెందిన రైతుల ఉపాధి హామీ పథకంలోని 266 పనుల గురించి వివరించారు.అక్టోబరు 03 నుంచి గ్రామాల్లో ఉపాధి హామీ పనుల గురించి ప్లానింగ్ టీమ్స్ సభ్యులు గ్రామాల్లో పర్యటించి పనులను గుర్తింపు కార్యక్రమం వారంరోజులు నిర్వహించి రెండవ గ్రామ సభలో ప్రజల భాగస్వామ్యంతో గ్రామ పంచాయతీ పాలకమండలి నుంచి అమోదంపోందటం జరుగుతుంది అని ఆయా గ్రామాలకు హాజరైన ప్లానింగ్ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో ఎంపీడీఓ జె రాములు నాయక్, ఏపీఓ బి రమేష్ గౌడ్,టీఏలు ఏ మల్లేశం,జె యాదిరెడ్డి, డి శ్రీశైలం గౌడ్,డి నిర్మల,ఆయాగ్రామాల్లో ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు,ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు, తాజా మాజీ సర్పంచ్లు, తాజామాజీ ఎంపీటీసీలు, తాజామాజీ వార్డు మెంబర్లు, ఆఖిలపక్ష నాయకులు, రైతులు, ఉపాధి హామీ కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

## పాలేపాక ఎల్లయ్య మృతికి సంతాపం వ్యక్తం చేసిన బిఆర్ఎస్ నాయకులు

**-కేహేచ్ఛఆర్ ఫౌండేషన్ అధినేత 5000 ఆర్థిక సహాయం అందచేత**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పారుపల్లి గ్రామంలో బుధవారం రోజు మరణించిన పోలేపాక ఎల్లయ్య మరణానికి సంతాపం తెలియజేస్తూ పారుపల్లి గ్రామ బిఆర్ఎస్ నాయకులు కేహేచ్ఛఆర్ ఫౌండేషన్ అధినేత బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి రూ.5,000/- ఆర్థిక సాయం పంపించగా మృతుని కుటుంబానికి అందించారు. ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు లగ్గాని రంగయ్య, తాజా మాజీ సర్పంచ్ లగ్గాని రమేష్, మాజీ వైస్ ఎంపీపీ బూడిద రాములు, బిఆర్ఎస్ నాయకులు కాంసాని రాంరెడ్డి, లగ్గాని లక్ష్మీనారాయణ, దుంపల కిషన్ రెడ్డి ,దుంపల సురేందర్ రెడ్డి, అముదాల సత్తి రెడ్డి, దయ్యాల విక్రమ్, దయ్యాల రమేష్, చెవ్వ చంద్రయ్య మరియు పారుపల్లి గ్రామ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట ఎంపిపి ఆవరణలో గాంధీ జయంతి



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలో గాంధీ జయంతి సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయా ఆవరణలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బంధారపు బిక్షపతి గౌడ్, యాదగిరిగుట్ట మున్సిపల్ కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్ యాదవ్, గుండ్లపల్లి భరత్ గౌడ్ , సుడుగు శ్రీనివాస్ రెడ్డి,ఎరుకల హేమెందర్ గౌడ్, కాటబత్తిని ఆంజనేయులు, నువ్వుల రమేష్, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ గుడ్ల నరేష్ కుమార్ ,యాదగిరిగుట్ట పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు నర్సింహ,శేఖర్ ,ముక్కెర్ల వెంకటేష్, మిట్ట చందర్ , పల్లపు బాలయ్య, మొలుగు నర్సింహ, శ్రీను, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు అండగా నిలబడుతున్న గంధసిరి శ్రావణ్ గౌడ్.

**- అర్పనపల్లి ప్రభుత్వ పాఠశాలలో టై,బెల్టు,ఐడికార్డులు అందజేత.**
**- విద్యార్థులకు అన్నివేళలా అండగా ఉంటానన్న యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ గంధసిరి శ్రావణ్ గౌడ్.**




**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**
కేసముద్రం మండలం అర్పనపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉన్న విద్యార్థులందరికీ ఉచితంగా టై,బెల్టు మరియు ఐడి కార్డులను యూత్ కాంగ్రెస్ మహబూబాబాద్ అసెంబ్లీ అధ్యక్షులు గంధసిరి శ్రావణ్ అందివ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం రానున్న రోజులలో తన వంతు కృషి చేస్తానని,ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నతమైన చదువులు చదువుకొవాలని,తరగతి గది భవిష్యత్తులో నిన్ను ఉన్నతమైన స్థానాలలో ఉంచగలుగుతుందని అన్నారు.విద్యార్థులు పుస్తకాలతో పాటు సామాజిక అంశాలను కూడా నేర్చుకోవాలని,సమాజంలో జరుగుతున్న ప్రతి ఒక్క అంశంపై విద్యార్థులు పట్టు సాధించాలని,రానున్న రోజులలో విద్యార్థులు అందరూ మంచి మంచి ఉద్యోగాలు సంపాదించి వారి తల్లిదండ్రులకు మంచి పేరును తెచ్చి పెట్టాలని అన్నారు.విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉంటే తన సహకారం ఉంటుందని ఈ సందర్భంగా వారు తెలిపారు.

# ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:**
కేసముద్రం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అహింస,శాంతియుత పోరాటం ద్వారా మన హక్కులను పొందే మర్గాన్ని చూపిన జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కేసముద్రం గాంధీ సెంటర్లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు ,పీసీసీ సభ్యులు దస్రునాయక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల మురళి,బండారు దయాకర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ వోలం రమేష్,మార్కెట్ డైరెక్టర్ సిహెచ్ వసంతరావు, ఎండి అయబ్ ఖాన్,చింత కుంట్ల యాదగిరి,వేముల శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీపీ,మాజి ఎంపీటీసీ బలు,మల్సూర్,దామరకొండ ప్రవీణ్, చిలువేరు సమ్మయ్య గౌడ్,బలు,తరాల సుధాకర్, పూలపాక నాగరాజు,చెడుపల్లి ఎలేందర్, ఎండి తాజుద్దీన్,రషీద్ ఖాన్,గ్రామ కమిటీ అధ్యక్షులు పోలేపల్లి వెంకటరెడ్డి, యాకూబ్, కనుకూల రాంబాబు, సరయ్య,సేవల్, బన్నిశెట్టి వెంకటేష్, పోకల శ్రీనివాస్,ఎండీ సమీర్, అరుణ్,బాధ్య,ఉప్పునుంతల శ్రీను, మామిడిచెట్టు మల్లయ్య, బాల,మాధ రమేష్, సుందర్ వెంకన్న, సముద్రాల మహేష్,పిల్లి రమేష్, బానోత్ వెంకన్న,ఆగి చిన్న వెంకన్న, కిరణ్, ఎండి నూరోద్దీన్, బాల్మోహన్, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కేసముద్రం విలేజ్ లో...**
బుధవారం కేసముద్రం విలేజ్ లో గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అధ్యక్షతన మహాత్మా గాంధీ 155 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు కత్తెరసాల శ్రీనివాస్,గ్రామ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్ల రవి జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుదంగా అహింసా మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛ స్వాతంత్రాలు అందించారని, అహింసా మార్గాల ద్వారా ప్రజలను చైతన్యపరిచి స్వాతంత్రం సాధించడంలో కీలక భూమిక పోషించారని ఆయన సేవలు మరువలేనివని కొనియాడారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎన్నమాల మహేందర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కీర్తి సురేందర్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు మాసాడి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు బైరు వెంకన్న, బోళ్ల కటయ్య, కొల్లూరు స్వామి,బోళ్ల అశోక్,పెండెల లక్ష్మణ్, మాజీ వార్డు సభ్యులు గుండు లక్ష్మీనారాయణ, సొసకండ్ల సుభాష్ రెడ్డి,ఎన్ను ఎల్లయ్య,ఎస్కే జానీ,ఉట్కూరు బిక్షం,ఎస్కే అమీర్,ఎండి జానీ,కీర్తి సారయ్య తదితరులు పాల్గొన్నారు

## క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో యాదగిరిగుట్ట ట్రాఫిక్ పోలీస్ వారు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ విభాగం, మీడియా విభాగం,ఆలయ అయ్యగార్ల విభాగం వారితో కలిసి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య క్రికెట్ ఆడారు.గెలుపొందిన జట్టులకు శుభాకాంక్షలు తెలిపారు.

## అహింసా మార్గంలో స్వాతంత్రాన్ని సాధించిన నేత గాంధీ



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**
కేసముద్రం మండలం అమినాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు సామ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ అహింసా,శాంతియుత పోరాటం ద్వారా దేశ ప్రజలకు స్వాతంత్ర్యాన్ని అందించి,మన హక్కులను పొందే మార్గాన్ని చూపిన జాతిపిత మహాత్మా గాంధీ అని కొనియాడారు. ఈ సందర్భంగా గాంధీజి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు జన్ను కట్టయ్య, ఇనుముల కర్ణాకర్,లింగాల నేతాజీ,సప్పుడుగుట్ట గ్రామపంచాయతీ అధ్యక్షులు బానోతు రవి,మందుల కృష్ణమూర్తి,తుమ్మనపల్లి వెంకటరమణ నర్సయ్య,సామ శ్రీనివాస్ రెడ్డి,కొనకటి మహేందర్,ఎర్రంశెట్టి కృష్ణ,కొడారి నాగేంద్రబాబు,కాసు సతీష్,మడుపు శ్రీనివాస్,లింగాల యాకన్న,కడారి అజయ్ పాల్గొనడం జరిగింది.

## బతుకమ్మతో బిఆర్ఎస్ మండల మహిళ అధ్యక్షురాలు





**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో బుధవారం రోజు ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలకు బతుకమ్మను తయారు చేస్తున్న బిఆర్ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి. మండల కేంద్రంలోని స్వగృహంలో తోటి మహిళలతో కలిసి రంగురంగుల పూలతో బతుకమ్మను పేరుస్తున్న మహిళలు. ఇట్టి కార్యక్రమంలో సోలిపురం అరుణ, జానమ్మ, దేవమ్మ, నవనీత, అలివేల,తదితరులు పాల్గొన్నారు.

## తాజ్ పూర్ గ్రామంలో డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు



**తరంగాలు,ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతీపిత మహాత్మా గాంధీ జయంతి సందర్బంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారితో పాటు తాజ్ పూర్ గ్రామ ప్రత్యేక అధికారి ఎంపీడీఓ శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి నర్సింగరావు మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# మహాత్మా గాంధీ అడుగుజాడల్లో ప్రతీ ఒక్కరు నడవాలి

-నెక్కొండలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు..



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-**
మహాత్మా గాంధీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి అన్నారు.మహాత్మా గాంధీ జయంతి ని పురస్కరించుకొని నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ ఆధ్వర్యంలో నెక్కొండ పట్టణ కేంద్రంలో మహాత్మా గాంధీ విగ్రహానికి టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతియుతంగా ప్రజలందరూ జీవించాలని, గాంధీజీ కన్న కలలను సాకారం చేయడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. భారతదేశానికి అహింస మార్గంలో స్వాతంత్రాన్ని అందించిన గొప్ప వ్యక్తి గాంధీ అని అన్నారు. దేశ ప్రజలందరినీ ఏకతాటిపై తీసుకువచ్చి బ్రిటిష్ పాలన నుంచి భారతదేశానికి విముక్తి కలిగించిన గొప్ప వ్యక్తి మహాత్మా గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, శ్రీ రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్లు, అడ్వకేట్ బండి శివకుమార్, మార్కెట్ డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి, బొమ్మరబోయిన రమేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్, కాంగ్రెస్ నాయకులు ఈదునూరి సాయి కృష్ణ, కుసుమ చెన్నకేశవులు, పోలిశెట్టి భాను ప్రకాష్, వడ్డురి కుమార స్వామి. కక్కెర్ల నాగయ్య, ఓబీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి ఎడ్ల వెంకన్న , ఈదునూరి ప్రభాకర్, మౌటం కృష్ణంరాజు, తాళ్లపల్లి చెన్నకేశవులు, పేరాల ఉపేందర్, తాళ్లపల్లి భాస్కర్, కొత్తకొండ గణేష్, పొట్లపల్లి వీరస్వామి, మూసిని సారయ్య, కొత్తకొండ విద్యాసాగర్, కందిక వీరస్వామి, వద్దే సంతోష్, గడ్డం ఆనందం, మహమ్మద్ అమీద్, మహమ్మద్ అఫ్జల్, దేవన బోయిన విజేందర్, జంజాల యాకూబ్,జన్ను రవి, మహమ్మద్ పాషా,కందీక వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బాపూజీ గాంధీ ,మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రిల జయంతిని ఘనంగా నిర్వహించిన బిజెపి నాయకులు






**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ తెలంగాణ సేవ మహా యజ్ఞం 2024 అక్టోబరు 2 మహాత్మా గాంధీకి మరియు మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రికి ఆత్మకూరు(ఎం) బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో పూల మాలాంకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవా మహా యజ్ఞ జిల్లా కన్వీనర్ తుమ్మల మురలీధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, జిల్లా ఫోక్ పర్సన్ బొబ్బల ఇంద్రారెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి బండారు సత్యనారాయణ, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు సూదగానీ శ్రీహరి గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు లోడ్ వెంకటయ్య, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి లోడి మహేష్, భూతు అధ్యక్షుడు సహదేవ్, గడ్డం స్వామి, అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.

## రాచకొండ కమిషనరేట్ పరిధిలో డీజే వినియోగంపై నిషేధం

**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మతపరమైన ఊరేగింపుల్లో డీజే సౌండ్ సిస్టమ్ వినియోగంపై నిషేధం విధిస్తూ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు.డీజేల నుంచి అధిక డెసిబెల్స్ తో ఉత్పన్నమయ్యే శబ్దాల కారణంగా హృద్రోగులకు గుండెపోటు,ఇతర హృదయ సంబంధ ఇబ్బందులు వచ్చే ప్రమాదాలు ఉండడంతో పాటు చిన్నపిల్లలకు శాశ్వత వినికిడి సంబంధ సమస్యలు ఏర్పడే అవకాశం ఉన్నట్టు పలు పరిశోధనలు తెలియజేస్తున్నాయి. అంతే కాక సామాన్య ప్రజలు,ముఖ్యంగా వృద్ధుల ఆరోగ్యం దెబ్బతింటుందనే కారణంతో ఇకపై రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఊరేగింపుల్లో డిజే సౌండ్ మిక్సర్లు, యాంప్లిఫయర్ మరియు బాణాసంచా ఉపయోగించడాన్ని నిషేధిస్తూ పోలీసు కమిషనర్ కీలక నిర్ణయంతీసుకున్నారు.ఈనిబంధనలు,ప్రభుత్వఅనుమతులను ఉల్లంఘిస్తే బీఎన్ఎస్ 223,280,292, 293,324, బీఎన్ఎస్ఎస్152, పర్యావరణ పరిరక్షణ చట్టం సెక్షన్15కింద కేసులు నమోదు చేస్తామని సీపీ వెల్లడించారు.ఈ నిషేధ ఉత్తర్వులను ఎవరైనా అతిక్రమిస్తే ఐదేళ్లు జైలు శిక్ష,రూ.లక్ష జరిమానా ఉంటుందని కమిషనర్ తెలిపారు.ఈ ఉత్తర్వులు పూర్తి స్థాయిలో అమలు చేయాలని రాచకొండ పరిధిలోని అన్ని జోన్ల అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్టు పేర్కొన్నారు. ప్రజలకు,విధుల్లో ఉండే అధికారులకు కలుగుతున్న ఇబ్బందులు, తలెత్తున్న సమస్యలను విశ్లేషించి అందరీఅభిప్రాయాలను తీసుకున్న తర్వాత ఈ నిషేధాన్ని అమలు చేస్తున్నట్లు వివరించారు.

## శ్రీదేవి శవన్నవరాత్రుల ఉత్సవాలకు ఎస్సై ప్రవీణ్ కు ఆహ్వానం



**తరంగాలు/పర్వతగిరి:**
స్నేహ జ్యోతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వడ్లకొండ గ్రామం లో నిర్వహించే శ్రీదేవి శవన్నవరాత్రుల 13వ వార్షిక ఉత్సవాలను మహొత్సవముకు ఎస్సై ప్రవీణ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్, సాయి కుమార్,రాంబాబు, సతీష్, సునిల్, హరీష్, రాజు, శివ, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు...



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ గాంధీ జయంతి సందర్భాన్ని పురస్కరించుకుని, సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించబడినాయి. ఈ వేడుకలో కార్యాలయ సిబ్బంది, సబ్ కలెక్టర్ కార్యాలయ అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ ఈ సందర్భంగా మహాత్మా గాంధీ సేవలను ప్రస్తావిస్తూ, “గాంధీజీ దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహిస్తూ అహింస, సత్యాగ్రహం వంటి విలువలను ప్రపంచానికి పరిచయం చేశారు. ఆయన చూపిన మార్గం ద్వారా ప్రజలు సమాజంలో సమానత్వం, న్యాయం సాధించగలిగారు. ఆయన చేసిన కృషి యువతకు స్ఫూర్తిదాయకం,” అని అన్నారు.ఈ కార్యక్రమంలో గాంధీ జీవితంపై ప్రదర్శనలు, ప్రత్యేక ప్రసంగాలు కూడా నిర్వహించారు. పాల్గొన్నవారంతా గాంధీ పట్ల తమ గౌరవాన్ని తెలియజేసారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కుర్ మండల కేంద్రంలో జాతిపిత మహాత్మాగాంధీ 155వ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహనికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా, మండల నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి, గౌరు శ్రీనివాస్ గుప్తా, సోమయ్య, పాండు తదితరులు పాల్గొన్నారు.

## పలువురి మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి





**తరంగాలు/పర్వతగిరి:**
బుధవారం రోజు పర్వతగిరి మండల కేంద్రం లో ఇటివల జంగ వీరమల్లు మరియు వడ్లకొండ గ్రామానికి చెందిన అలగునూరి సమ్మయ్య ఈల్లందుల అంకుస్ మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన మాజీ గ్రామీణ అభివృద్ధి పంచాయితిరాజ్ & మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.వీరితో పాటు మాజీ సర్పంచ్ లు చింతపట్ల సోమేశ్వర్ రావు,గోనె సంపత్,మాజీ ఎంపిటిసి మాడుగుల రాజు,చిదురాల వేణుగోపాల్,వడ్లకొండ మాజీ సర్పంచ్ అమడగాని రాజు, ఉప సర్పంచ్ ఉప్పలయ్య, సంపత్ రావు,సదానందం తదితరులు పాల్గొన్నారు.

## గాంధీనగర్ అసోసియేషన్ అధ్యక్షులుగా కొండపర్తి బాలాచారి ఎన్నిక



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలోని గాంధీనగర్ అసోసియేషన్ వాసులు గాంధీ జయంతి ఉత్సవాలను ఘనంగానిర్వహించారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది కమిటీ అధ్యక్షుడిగా కొండపర్తి బాలచారి గౌరవ అధ్యక్షులుగా గంజి నారాయణ ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడు మాట్లాడుతూ గాంధీజీ స్వతంత్ర ఉద్యమం కాలంలో చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ దశరథ డాక్టర్ వెంకటేశం ములుగు నరసయ్య పున్న ఆంజనేయులు తాటి రాములు బొమ్మగాని వెంకటేశం అప్పిశెట్టి నరేందర్ శ్రీనివాసచారి ఎగ్ రాజు కీర్తి సోమేశ్ ములుగు రవి అప్పిశెట్టి సంతోష్ డోగిపర్తి సంతోష్ రమేష్ రాపోలు శ్రీనివాస్ గంజి వెంకటేశం నామాల జగన్మోహన్ గజ్జల అమరేందర్ కూరపాటి నవీన్ గంజి నరేష్ రచ్చ సంతోష్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

## బీజేపీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు...



**తరంగాలు/తొర్రూర్..**
తొర్రూర్ పట్టణంలోని స్థానిక గాందీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈసందర్బంగా బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ మాట్లాడుతూ భరతమాత దాస్య శృంఖలాలను తెంచడం కోసం జరిగిన స్వాతంత్ర్య సంగ్రామంలో మహాత్మా గాంధీ కీలక పాత్ర పోషించారు అని తెలిపారు.అహింసా మార్గం లో లక్షలాది మంది ధేశ భక్తులను పోగుచేసి బ్రిటిష్ వారిపై పోరాటం సాగించి అందరికీ ఆదర్శనీయుడయ్యాడని కొనియాడారు.మహాత్ముని స్ఫూర్తి తో ప్రధాని నరేంద్ర మోడీ స్వచ్ఛ భారత్ ను దేశ వ్యాప్తంగా నిర్వహించి ప్రజలకు పరిసరాలు, పరిశుభ్రత పాటించడం, బహిరంగ మలవిసర్జన నివారించేలా ఇంటింటికి మరుగుదొడ్ల నిర్మాణం చేసి అంటురోగాలు ప్రబలకుండా చర్యలు తీసుకొని ప్రజల ఆరోగ్యాన్ని రక్షించే విధంగా క్రృషి చేస్తున్నారు అని తెలిపారు.ఈకార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా నాయకులు కన్నెకంటి క్రిష్ణా రెడ్డి, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు పైండ్ల రాజేష్,జలగం రవి, విష్ణు వర్ధన్ చారి, ఎస్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాయపురం రాజకుమార్, అర్బన్ ఉపాధ్యక్షులు నర్కుటి ఛలపతి రాజ్,గంధం రాజు, ఓబీసీ మోర్చా అర్బన్ అద్యక్షుడు చెన్నోజు విజయ్ కుమార్,బీజేవైఎం అర్బన్ అధ్యక్షుడు శీలం శ్రీనాథ్, వివిధ బూత్ కమిటీ అధ్యక్షులు బి.రాజ్ కుమార్, నాగేష్, శివగణేష్,వెంకట స్వామి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం పాశుపతాస్త్రం లాంటిది.

**-వాగబోయిన సాంబశివరావు దొర, సమాచార హక్కు చట్టం కో కన్వీనర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.**
**-సమాచార హక్కు ప్రతి ధరఖాస్తుదారుడు వినియోగదారే...**
**-కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో 12 అక్టోబర్ 2005 సంవత్సరంలో సమాచార హక్కు చట్టం అమలు...**
**-అవినీతి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించడంలో కీలక పాత్ర వహించిన సమాచార హక్కు చట్టం..**



**పినపాక/తరంగాలు**
భారత దేశంలో ఇప్పటి వరకు తీసుకు వచ్చిన చట్టాలలో అరుదైన చట్టంగా పేరొందింన చట్టంగా సమాచార హక్కు చట్టం ముందు వరుసలో నిలుస్తుందని, సామాన్యుడి చేతిలో సమాచార హక్కు చట్టం పాశుపతాస్త్రం లాంటిదని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమాచార హక్కు చట్టం కో కన్వీనర్ వాగబోయిన సాంబశివరావు అన్నారు.దీనిని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో 12 అక్టోబర్ 2005 సంవత్సరంలో సమాచార హక్కు చట్టంగా అమలులోకి తెచ్చిందన్నారు.సమాచారం కోరే హక్కు మీ హక్కు అని, ప్రభుత్వ పాలనకు సంబంధించి వెలుగులోకి రాని అనేక అంశాల గూర్చి తెలుసుకోవడానికి సమాచార హక్కు సామాన్య ప్రజలకు సైతం ఆయుధంగా మారింది. దీని గురించి రాజ్యాంగం లోని ప్రాథమిక హక్కుల్లో 19వ ప్రకరణలో అంతర్గతంగా పొందుపరిచినారు ప్రజాస్వామ్య పాలనలో ప్రభుత్వ పాలకులు తీసుకునే నిర్ణయాలు వాటిని ఏ ప్రతిపాదికన తీసుకున్నారనే సమాచారం తదితర విషయాలు ప్రజలకు తెలియాల్సి ఉంటుంది అలా తెలియాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వానిదే. పౌరులు ఈ చట్టం క్రింద సమాచారాన్ని కోరదలుచుకున్న వారు ఫలానా భాష అంటూ ఏమీ లేదు ఇంగ్లీషులో లేక హిందీలో లేక స్థానిక అధికార భాషలో రాతపూర్వకంగా లేక ఎలక్ట్రానిక్ రూపంలో నిర్ణయిత రుసుముతో తమ అభ్యర్థనను సంబంధిత అధికార యంత్రం గానికి లిఖితపూర్వకంగా తెలియపరచవచ్చు. మీరు ఏదైనా సమాచారం అడిగితే.. సంబంధిత శాఖ వారు మీరు కోరిన సమచారం లేదు, అందుబాటులో లేదు,ఇవ్వము అంటున్న అధికారులకు, మీరు తెలుసుకోవాలిసిన అంశాలు ఉన్నాయని అన్నారు. ఈ సందర్భంగా వాగబోయిన సాంబశివ మాట్లాడుతూ ఏదైనా శాఖకు సంబంధించిన అధికారులు సమాచారం ఇవ్వకపోతే ఆ ప్రజా సమాచార అధికారి ఐపిసి సెక్షన్స్ 166,167, 217, 218, 219, 220, 420, 406,407,408 నేర పరిదిలోకి వస్తారని .స.హ చట్టం కింద దరఖాస్తు దారులు కోరిన సమాచారాన్ని ఇవ్వవలసిందిగా విజ్ఞప్తి లేని పక్షములో సమాచార నిబంధనలు ఉల్లంఘించి నందుకు చట్టాన్ని దుర్వినియోగం చేసినందుకు గాను పై సెక్షన్ల ప్రకారం కేంద్ర,రాష్ట్ర కమిసనర్లు కూడా సమాచారం ఇవ్వని వారిని జైలుకు పంపవచ్చు అని చట్టంలో పేర్కొనబడిందని తెలిపారు. ఒకవేళ పూర్తి అవగాహనా లేకపోతె క్రింది వివరాలు ప్రకారం సమాచార హక్కుకి ప్రతి ధరఖాస్తుదారుడు వినియోగదారే అని30రోజుల్లో సమాచారం ఇవ్వకుంటే వినియోగదారుల ఫోరమ్ కు వెళ్ళవచ్చున్నారు. సమాచారాన్ని కోరటనికి దరఖాస్తు ఫారం లేదని, కావలసిన సమాచారం తెల్లకాగితం పై రాసి తిజూనీ (ప్రజా సమాచార అధికారికి) అడగవచ్చు అన్నారు. సమాచారం కోరే సంబంధిత శాఖ అధికారికి డైరెక్టుగా గాని రిజిస్టర్ పోస్టు ద్వారా అయనకి పంపి సమాచారం అడగవచ్చని తెలిపారు.ధరఖాస్తుదారునికి వయసు స్థానికత అవసరం లేదు,సెక్షన్ 2 (F) ప్రకారం సమాచారం నిర్వచనం, (కార్యాలయాల్లో రికార్డులు, పత్రాలు, మెమోలు, ఈ మైయిల్స్, అభిప్రాయాలు, పుస్తకాలు, ప్రకటనలు, సీడీలు, డివిడిలు, మొదలైనవి),సెక్షన్ 2 (H) ప్రకారం సమాచార చట్ట పరిధిలోకి వచ్చే కార్యాలయాలు (ప్రభుత్వంచే గుర్తింపుబడిన, స్వచ్ఛంద సంస్థలు), సెక్షన్ 2(I) ప్రకారం రికార్డు నిర్వచనం, సెక్షన్ 2(J) ప్రకారం ప్రభుత్వం చేపట్టే అన్ని కార్యక్రమాలు పరిశీలించవచ్చు,ఏ ప్రభుత్వపు కార్యాలయంలో రికార్డులనైనా దరఖాస్తు చేసుకొని తనిఖీ చేయవచ్చని, అవసరం అయితే జిరాక్స్ చేసుకోవచ్చని, సెక్షన్ 2(జె (1) ప్రకారం పనులను, పత్రాలను తనిఖీ చేసే హక్కు (ఒక గంటకు రూ5/-) సెక్షన్ 3 ప్రకారం పౌరులందరికి సమాచారం ఇవ్వాలని.(ధరఖాస్తు చేసుకోవడానికి మీ పరిధి కాదు అని ప్రశ్నించడానికి వీలు లేదు) సెక్షన్ 4(1)(ఎ) ప్రకారం ప్రతి శాఖ వారు రికార్డు నిర్వహణ, సెక్షన్ 4(బి) ప్రకారం స్వచ్ఛందముగా వెల్లడించవలసిన సమాచారం ఎవరు అడగక ముందే సమాచారాన్ని అందుబాటులో ఉంచాలని, సెక్షన్ 4(1)(సి), (డి) ప్రకారం నిర్ణయాలు వాటికీ కారణాలు చెప్పకరలేదన్నారు. (సమాచారం ఎందుకు అని చెప్పక్కరలేదు), సెక్షన్ 4(2) ప్రకారం వీలయినంత ఎక్కువుగా స్వచ్ఛందంగా ఇవ్వవలసిన సమాచారం ఇవ్వాలని. సెక్షన్ 6(1),(2) ప్రకారం సెక్షన్ 4(4) ప్రకారం స్థానిక భాషలో ప్రజాసమాచార అధికారులు (ఐపిఒ)అప్పిలేట్ అధికారుల నియామకం. సెక్షన్ 6(1) ప్రకారం సమాచార హక్కు దాఖలు విధానం. సెక్షన్ 6(2) ప్రకారం సమాచారం ఎందుకో చెప్పనక్కరలేదని సెక్షన్ 6(3) ప్రకారం కోరిన సమాచారం సంబంధిత శాఖ అధికారికి దరఖాస్తు బదిలీ (సమాచారం మరో కార్యాలయానికి పంపావలసిన బాధ్యత అధికారులదే) సెక్షన్ 7(1)ప్రకారం 30రోజుల లోపు సమాచారం. ఇవ్వవలసిందే.. వ్యక్తి జీవితానికీ స్వేచ్ఛ సంభందించినది ఐతే 48 గంటల లోపే ఇవ్వాలని సెక్షన్ 7(3(ఎ) ప్రకారం సమాచార రుసుము (కోర్టు సంబంచిన మాత్రం రూ25/- మిగతా శాఖ వారికి రూ.10/- మాత్రమే చెల్లించాలి అని తెలిపారు.

(1) నగదు
(2) ఇండియన్ పోస్టల్ ఆర్డర్లు,
(3) డిమాండ్ డ్రాఫ్టు,
(4) కోర్టు ఫీ స్టాంపు వేయాలి,
(5) బ్యాంకర్స్ చెక్కురూపంలో మాత్రమే దరఖాస్తు రుసుం, ఎకౌంట్ అధికారి పేరిట పంపించాలి.

విలయినంతగా పోస్టల్ ఆడారు మాత్రమే రుసుముగా చెల్లించాలి. (ప్రతి పేజీకి, ఏ-4 రూ 2/- చెప్పున, సీడికి రూ100/- చెప్పున, ప్లాపి కి రూ.50/- చెప్పున, డీవీడీ కి 200 చెలించాలి.కోర్టు లో ప్రతి పేజీకి రూ. 5/- చెప్పున చెల్లించాలి). సెక్షన్ 7(1) ప్రకారం దరఖాస్తు గడువు 30 రోజులు,సెక్షన్ 7(6) ప్రకారం, గడువులోపు సమాచారం ఇవ్వకుంటే సమాచారం ఉచితముగా ఇవ్వాలి. సెక్షన్ 8(1) ప్రకారం సమాచారం మినహాయింపులు (డాక్టర్ రోగికి ఇంజెక్షన్ ద్వారా ఇచ్చిన మందులు, మనిషికి ఉన్న వ్యాధులు, దేశ రక్షణకు సంబంచించిన ఒప్పందాలు) సెక్షన్ 8(2) ప్రకారం అడిగిన సమాచారంలో ప్రజాప్రయోజనం ఉంటే వర్తించవు. మినహాయింపులు సెక్షన్18 (1) ప్రకారం కమీషన్లకు పిర్యాదు సెక్షన్ 19(1) ప్రకారం మొదటి అప్పీలు, సెక్షన్ 19(3, రెండవ అప్పీలు, 90 రోజుల లోగా రాష్ట్ర కేంద్ర సమాచార కమీషన్ అప్పీల్ చేసుకోవాలి, సరైన కారణాలు ఉంటే 90 రోజుల తరువాత అప్పీల్ చేసుకోవచ్చు. సెక్షన్ 19(1) ప్రకారం కమిసన్ల నిర్ణయాలు.. సెక్షన్19(8) (బి) ప్రకారం ధరాఖస్తుదారు తనకు సంబంధించిన ఆర్థికపరమైన కష్టనష్టాలపై కమిషన్ ఆధారాలు సమర్పించాలి.సక్రమంగా ఉంటే నష్టపరిహారం మంజూరు చేయాలి. సెక్షన్ 20(1) ప్రకారం సమాచారం ఇవ్వకపోతే (తప్పుడు సమాచారం ఇస్తే రోజుకు రూ. 250 చొప్పున రూ 25,000 వరకు జరిమానా, సెక్షన్20(2) ప్రకారం క్రమశిక్షణ చర్యలకు సిపారసు గడువులోగా సమాచారం ఇవ్వకపోతే వినియోగదారుల పోరానికి వెళ్ళవచ్చు. సహ చట్టం 2005 లో రాజకీయ నాయకులకు ప్రవేశం లేదని అన్నారు.అవినీతి రహిత మెరుగైన సమాజం కోసం సమాచార హక్కు చట్టం అవినీతి అక్రమాలపై ఉక్కు పిడికిలి లాంటిదని, ప్రతి ఒక్కరు సమాచార హక్కు పూర్తి అవగాహన కలిగి ఉండి, మీ ప్రాంతాల్లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై సమాచార హక్కు సంధించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమాచార హక్కు చట్టం కో కన్వీనర్ వాగబోయిన సాంబశివరావు తెలియజేశారు.

## మండలంలో మొదలైన బతుకమ్మ సంబరాలు.

**-గోపాలరావు పేట గ్రామంలో బతుకమ్మ ఆడుతున్న ఆడపడుచులు.**



**పినపాక/తరంగాలు**
మండలంలో వివిధ గ్రామాలలో బుధవారం నుండి తొలిరోజు బతుకమ్మ అయిన ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు మొదలయ్యాయి. ఆడపడుచులు తీరొక్క పూలతో బతుకమ్మ ను అందంగా తీర్చిదిద్ది ఎంగిలి పూల బతుకమ్మలో పాల్గొని బతుకమ్మ పాటలతో కోలాటాలు ఆడుతూ సంబరాల్లో మునిగిపోయారు. గోపాలరావు పేట గ్రామంలో ముత్యాలమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తొలిరోజు బతకమ్మ ఏర్పాట్లు ఘనంగా నిర్వహించారు. ఆడపడుచులకు చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రౌండ్,లైటింగ్,సౌండ్ సిస్టం, వాటర్ సదుపాయాన్ని ఏర్పాటు చేసి అందరినీ మైమరిపించారు. అదేవిధంగా ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా సద్దుల బతుకమ్మ రోజు ఆడపడుచులకు ఆటల పోటీలు నిర్వహిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.

## గాదె వినిల్ జ్ఞాపకార్థంగా హెల్మెట్లు పంపిణీ చేసిన కాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నాగబాబు








**తరంగాలు/ఉమ్మడి జిల్లా క్రైమ్:**
కాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నాగబాబు మరియు ఎస్సై రావెళ్ళ రామారావు ఆధ్వర్యంలో హెల్మెట్ పంపిణీ జరగడం జరిగింది.గాదే వినిల్ జ్ఞాపకార్థంగా గాదె అరుణ్ వాళ్ళ తమ్ముడు అయినా ఇలాంటి మరణాలు రోడ్డు ప్రమాదాలు ఎలిఫెంట్ లేకుండా సంభవించకూడదని తన అన్నయ్య లాగా ఎవరు ఇలా కాకూడదని ఆయన జ్ఞాపకార్థంగా కాజీపేట ట్రాపిక్ ఇన్స్పెక్టర్ నాగబాబు మరియు ట్రాపిక్ ఎస్సై రావెళ్ల రామారావు ఆధ్వర్యంలో రోడ్డు మీది వెళ్లే ఫ్యామిలీస్ కు హెల్మెంట్లు పంచడం జరిగింది కచ్చితంగా ఎలిమెంట్ అన్నది ప్రమాదము సంభవించకుండా ముందు జాగ్రత్తగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ గాదే అరుణ్ వాళ్ళ తమ్ముడు వినిల్ జ్ఞాపకార్థం హెల్మెట్లు పంపిణీ చేశారు. సంవత్సరము రోడ్డు ప్రమాదాల పైన అవగాహన కల్పిస్తూ ఇలాంటి కార్యక్రమాలు జరగాలని వాళ్ళ మిత్రబృందంతో బుధవారం రోజు ఉదయం అంబేద్కర్ సర్కిల్ సెంటర్లో కార్యక్రమం చేయడం జరిగింది హెల్మెట్లు పంచడం జరిగింది దీనికి సంబంధించి ప్రయాణికులు చాలా సంతోషం వ్యక్తంపరిచారు అందరికో స్ఫూర్తిని కలిగించిందన్నారు.

## బతుకమ్మ సంబరాలకు వేళాయె తొలి రోజు ఎంగిలి పూల బతుకమ్మ

**-కేసముద్రం మండలంలోని అర్పణ పల్లి గ్రామంలో ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలు**





**తరంగాలు/ ప్రతినిధి,కేసముద్రం:**
తెలంగాణ సంస్కృతి చిహ్నం ఈ బతుకమ్మ పండుగ ప్రకృతితో మమేకమై పండుగ ఇది జానపద గీతాలు తో చిన్న పెద్ద అనే తేడా లేకుండా ఆడుతూ పాడుతూ చేసుకునే గొప్ప పండుగ రంగురంగుల పూలతో తెలంగాణలోని ప్రతి గ్రామం శోభయమానంగా మారిపోతుంది ప్రకృతి రమణీయత కొట్టుకొచ్చినట్లుగా కనిపించే కలర్ ఫుల్ పండుగ ఇది ఇవాళ నుంచి బతుకమ్మ సంబరాలు మొదలవుతున్న నేపథ్యంలో ఆ పండుగ విశిష్టత తొలిరోజు జరుపుకునే ఎంగిలి బతుకమ్మ పండుగ బతు కంటే తెలుగులో జీవించే లేదా జీవితం అని అర్థం అమ్మ అంటే తల్లి అని అర్థం దాన్ని బతుకమ్మ అని అంటారు అంటే జీవితమంతా సంతోషకరంగా సాగిపోవాలనేది ఈ బతుకమ్మ పండుగ అంతర్యం ఈ పండుగ మహాలయ అమావాస్య లేదా భద్రపద అమావాస్య తో ప్రారంభమవుతుంది దీన్ని తెలంగాణలో పెత్రాస అమావాస్య అని కూడా పిలుస్తారు ఈ రోజున గొనుగు తంగేడు పట్టుకొచ్చి బంతి చామంతి వంటి రకరకాల పూలతో బతుకమ్మను పేర్చి మహిళలంతా ఒక చోట చేరి ఆడి పాడడం సాంప్రదాయం

## డీజేఎఫ్ మండల అధ్యక్షుడిగా శంభోజు శ్రీనివాస్

**-ప్రధాన కార్యదర్శి గా సంతోష్ రెడ్డి,కోశాధికారిగా మోసెస్ కిరణ్ నియామకం...**



**తరంగాలు /ఉమ్మడి ఆదిలాబాద్ ప్రతినిధి :**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం ఆర్.కె ఫంక్షన్ హాల్ లో బెల్లంపల్లి మండల డీజేఎఫ్ కమిటీ ఎన్నికలను డీజేఎఫ్ జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి ఆదేశాను సారం, రాష్ట్ర, జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. డీజేఎఫ్ మండల అధ్యక్షులుగా సంబోజు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గా సంతోష్ రెడ్డి, కోశాధికారిగా మోసేజ్ కిరణ్, వైస్ ప్రెసిడెంట్ గా కర్ణకొండ రవి, కాంపల్లి మల్లేష్, జాయింట్ సెక్రెటరీగా పసుపులేటి వంశీ, అదే విధంగా కన్నెపల్లి మండల ఇన్చార్జులుగా దుగుట వెంకటేష్, చంద్రయ్య, నెన్నెల్ మండలం ఇన్చార్జిగా కర్ణకొండ రవి లు నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోల శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపాల్ రెడ్డి, బత్తుల సతీష్, ఉత్తర తెలంగాణ ఇన్చార్జి పార్వతి రాజిరెడ్డి, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మోకనపల్లి బద్రి, ప్రధాన కార్యదర్శి బర్ల తిరుపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ అనపర్తి కుమారస్వామి, అధికార ప్రతినిధి శ్రీకర్, నగేష్, ఎల్తూరి శంకర్, ఎండీ.నవాబ్, మందమర్రి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుంగ సురేందర్, బెల్లంపల్లి డీజేఎఫ్ మండల మాజీ అధ్యక్షులు ఎనగందుల దత్తు,తదితర డీజేఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఖమ్మం నగరపాలక సంస్థలో ఘనంగా మొదటిరోజు బతుకమ్మ సంబరాలు

**-సంబరాల్లో పాల్గొన్న నగర మేయర్ పునుకొల్లు నీరజ**




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
తొమ్మిది రోజుల పాటు సాగే ఆటపాటల పండుగ బుధవారం ఎంగిలిపూల బతుకమ్మతో ఆరంభమైంది.ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఖమ్మం కార్పొరేషన్,మెప్మ మహిళా ఉద్యోగులు,స్వయం సహాయక సంఘం మహిళలు,స్త్రీ-శిశు సంక్షేమ శాఖల మహిళా ఉద్యోగులు అందరూ కలిసి ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయం నందు బతుకమ్మ మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.నగర మేయర్ పునుకొల్లు నీరజ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ,కుటుంబ సభ్యులందరిని ఒక దగ్గరికి చేర్చి, ప్రకృతితో మమేకమయ్యేలా చేసే పండుగ బతుకమ్మ అని అన్నారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచేది బతుకమ్మ పండుగ అని మేయర్ తెలిపారు. తెలంగాణ ఆడపడుచులు అంతా సంబరంగా జరుపుకునే వేడుక బతుకమ్మ అని, బంధాలను,అనుబంధాలను గుర్తుచేస్తూ,ప్రకృతి ని ఆరాధిస్తూ జరుపుకునే పూల పండుగ బతుకమ్మ అని మేయర్ అన్నారు.ఈ వేడుకల్లో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ సంపత్ కుమార్,మహిళా అధికారులు,ఉద్యోగులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఫ్యూయల్ సెల్ పరిశ్రమల ఏర్పాటుకు జపాన్ కంపెనీలకు ఆహ్వానం

-తోషిబా పరిశ్రమ సందర్శన,పెట్టుబడులకు,ఉమ్మడి భాగస్వామ్యానికి ఆహ్వానం
-ఇకపై ఆర్టీసీ లో అన్ని ఎలక్ట్రిక్ వాహనాలే!
-ప్రజా రవాణాలో జపాన్ బుల్లెట్ ట్రైన్స్ ప్రపంచానికే ఆదర్శం.
-రాష్ట్ర ఉపముఖ్యంత్రి భట్టి విక్రమార్కమల్లు
-జపాన్ దేశంలో రెండోరోజు బిజీ బిజీగా గడిపిన భట్టి



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:** జపాన్ దేశంలో మూడు రోజుల పర్యటనలో భాగంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు బుధవారం నాడు తోషిబా ప్రధాన కార్యాలయం పరిశ్రమల సందర్శన,ఫ్యూయల్ సెల్ విభాగాలఏర్పాటు, తదితర అంశాలపై సమావేశాలతో బిజీ బిజీగా గడిపారు. ఉదయం 8 గంటలకు టోక్యో నగరం నుండి బయలుదేరి 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రముఖ బహుళ జాతి ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ ఉత్పత్తుల దిగ్గజ కంపెనీ తోషిబా వారి ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు .రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,ఇంధన శాఖ కార్యదర్శి శ్రీ రోనాల్డ్ రోస్,సింగరేణి సిఎండీ ఎన్.బలరామ్,భారత రాయబార కార్యాలయ అధికారులు బన్సల్ దేవజాని సందర్శనలో పాల్గొన్నారు. తోషిబా ఎనర్జీ సిస్టమ్స్ అండ్ సొల్యూషన్స్ ఉన్నతాధికారి హిరోషి కనేట, వైస్ ప్రెసిడెంట్ శ్రీ షిగే రిజో కవహర, కనేట తదితర ఉన్నతాధికారులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రికి, అధికారులకు ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తోషిబా ఉత్పత్తుల సేవలను వారు వివరించారు.ప్రధానంగా ఎలక్ట్రానిక్ వస్తువుల ఉత్పత్తి కంపెనీ అయిన తోషిబా ఇప్పుడు పర్యావరణహిత సోలార్ ఉత్పత్తులలో అగ్రగామిగా ఉందని వివరించారు. ముఖ్యంగా,సోలార్ విద్యుత్తులో వినియోగించే ఫోటో వోల్టాయిక్ మాడ్యూల్స్ తయారీ,ఫ్యూయల్ సెల్,బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ టెక్నాలజీ,శక్తివంతమైన జనరేటర్లు,జీరో కార్బన్ ఎమిషన్ టెక్నాలజీలను వృద్ధి చేశామని సంబంధిత వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ తెలంగాణలో పెద్ద ఎత్తున సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయబోతున్నామని, దీనికి ఫోటో వోల్టాయిక్ మాడ్యూల్స్ కూడా పెద్ద సంఖ్యలో కావలసి ఉందని,అలాగే రానున్న కాలంలో ఫ్యూచర్ సిటీలో ఫ్యూయల్ సెల్ టెక్నాలజీ వినియోగం ఎక్కువగా ఉంటుంది కనుక రాష్ట్రంలో సంబంధిత యూనిట్ లను ఉమ్మడి భాగస్వామ్యంతో ఏర్పాటు చేయడానికి ముందుకు రావాలని కోరారు.విద్యుత్ ఉత్పత్తిలో కీలక పాత్ర పోషించే ఆధునిక జనరేటర్లు,విద్యుత్ పొదుపు మరియు నిల్వ ఉత్పత్తులు,విద్యుత్ వాహనాల బ్యాటరీలు,సంబంధిత సేవలు తెలంగాణలో అవసరమై ఉన్నాయని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ పెట్టుబడులతో తరలి రావాలని సూచించారు.తెలంగాణను ఎలక్ట్రానిక్ హబ్ గా మార్చడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఫ్యూచర్ సిటీలో గ్రీన్ ఎలక్ట్రికల్ వెహికల్స్ కి అగ్రస్థానం ఉంటుందని పేర్కొన్నారు.రాష్ట్రంలోని ఆర్టీసీ బస్సులు అన్నీ ఎలక్ట్రిక్ వాహనాలుగా రూపుదిద్దాలని భావిస్తున్నామని,ఈ నేపథ్యంలో తోషిబా సేవలు అవసరమవుతాయన్నారు. అలాగే సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా బొగ్గుతో పాటు లిథియం వంటి ఇతర ఖనిజ తవ్వకాల లోనికి ప్రవేశించనున్నదని,లిథియం బ్యాటరీల ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉన్న తోషిబా సింగరేణితో కలిసి ముందుకు పోవచ్చని సూచించారు.ల తోషిబా ఉత్పత్తుల కేంద్ర సందర్శన ఆ తర్వాత మధ్యాహ్నం 12 గంటలకు సమీపంలోని తోషిబా ఫ్యూయల్ సెల్ తయారీ యూనిట్ ను సందర్శించారు. న్యూక్లియర్ పవర్,థర్మల్ పవర్ ఉత్పత్తిలో వినియోగించే టర్బైన్లు,జనరేటర్ల తయారీ యూనిట్ ని పరిశీలించారు. ఫోటో వోల్టాయిక్ మాడ్యూల్స్, ఇతర బ్యాటరీల తయారీ విధానాన్ని పరిశీలించారు. తెలంగాణలో తోషిబాను మరింతగా విస్తరిస్తాం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచన మేరకు తోషిబా అధికారులు స్పందిస్తూ భారతదేశంలో కేవలం మూడు రాష్ట్రాల్లో మాత్రమే తాము తమ యూనిట్లను ప్రారంభించామని, దీనిలో తెలంగాణ ప్రముఖమైందన్నారు.తెలంగాణ రాష్ట్రం పరిశ్రమల స్థాపనకు, వ్యాపార విస్తరణకు ఎంతో అనుకూలంగా ఉన్నందున స్వయంగా కానీ రాష్ట్ర ప్రభుత్వంతో ఉమ్మడి భాగస్వామ్యంతో కానీ ఇక్కడ తమ పరిశ్రమలను విస్తరించేందుకు సానుకూలంగా ఉన్నట్లు తెలిపారు.ప్రస్తుత ఈవీ వెహికల్స్ ఉత్పత్తి సామర్థ్యాన్ని మరింతగా పెంచుతామని,ప్లాంట్ విస్తరణకు ప్రయత్నిస్తామని తోషిబా అధికారులు తెలిపారు.అనంతరం శ్రీ భట్టి విక్రమార్క మల్లు ఇతర అధికారుల బృందం సాయంత్రం నాలుగు గంటలకు బుల్లెట్ ట్రైన్ ద్వారా అక్కడికి సుమారు 700 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఒసాకా పట్టణానికి బయలుదేరింది.అక్కడ ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీ పానాసోనిక్ ప్రధాన కార్యాలయాన్ని,పరిశ్రమల్ని సందర్శించనున్నారు. ప్రజా రవాణాలో జపాన్ బుల్లెట్ ట్రైన్ ప్రపంచానికే ఆదర్శం ప్రజా రవాణా వ్యవస్థలో జపాన్ ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తుందని శ్రీ భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. టోక్యో నగరం నుంచి బుల్లెట్ ట్రైన్ లో మధ్యాహ్నం ఒసాకా పట్టణానికి బయలుదేరారు.700 కిలోమీటర్ల పొడవైన ఈ రైలుమార్గాన్ని కేవలం కేవలం 2 గంటల 20 నిమిషాలలో బుల్లెట్ ట్రైన్ ద్వారా చేరుకున్నారు. ప్రయాణం ఎంతో సౌకర్యవంతంగా సాగిందని,ట్రైన్ లో సౌకర్యాలు ఎంతో బాగున్నాయని ఈ తరహా రవాణా వ్యవస్థను తెలంగాణలో కూడా అభివృద్ధి పరచడానికి పూనుకోవాలని రైల్వే శాఖను కోరనున్నట్లు భట్టి పేర్కొన్నారు.

## పిడుగుపాటు తో ఇద్దరు వ్యవసాయ కూలీలు మృతి



**తరంగలు/ఉమ్మడి జిల్లా క్రైమ్** ఆత్మకూరు మండలం చౌల్లపెల్లి లో పిడుగుపాటు తో ఇద్దరు వ్యవసాయ కూలీలు మృతి . పత్తి ఏరడానికి వెళ్లిన కూలీలు వర్షం వస్తుండగా చెట్టు కింద ఉండగా పిడుగు పడడం తో ఇటుకాల నిర్మల,సోలెంక రమ, పిడుగు పడడం తో అక్కడికక్కడే మృతి

## ఖమ్మం పోలీస్ కమిషనరేట్లో గాంధీ జయంతి వేడుక



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** అక్టోబర్ 2న మహాత్మా గాంధీ జయంతి పురస్కారించుకొని బుధవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో అడిషనల్ డీసీపీ ఆడ్మీన్ నరేష్ కుమార్,అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు తో కలసి పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శాంతియుత పోరాటం ద్వారా మన హక్కులను పొందే మార్గాన్ని చూపిన జాతిపిత మహాత్మా గాంధీ మహానీయుడికి ఇవే మా ఘన నివాళులని అన్నారు.కార్యక్రమంలో ఏవో అక్తరూనీసాబేగం,ఆర్ ఐ కామరాజు,సెక్షన్ సూపరిండెంట్ జానకీరామ్,ఐటి కోర్ టీమ్,మినిస్ట్రీల్ స్టాఫ్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పింఛన్ రావడంలేదని గాంధీ విగ్రహానికి వినతిపత్రం



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు అవుతున్న కానీ 25వ డివిజన్ లో కొంతమంది వికలాంగులకు,వితంతువులకు,వృద్ధులకు,దిక్కులేని నిరుపేదలకు, పింఛన్ రావట్లేదని లబ్ధిదారులు గాంధీ యే మాకు దిక్కంటూ గాంధీ పార్క్ లో ఉన్న గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు.గత ప్రభుత్వం కూడా మాకు అన్యాయం చేసిందన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వాలకు స్పృహ కలిగించి తమకు పింఛన్ ఇప్పించాలని గాంధీజీని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో కందుకూరి ప్రదీప్ కుమార్,ఎండి అన్వర్,శ్రీను,తంగిశెట్టి అనసూయమ్మ, విజయలక్ష్మి, ముళ్లపాటి నాగమణి,బోనగిరి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు..



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-** నెక్కొండ మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి పార్టీ పట్టణ అధ్యక్షుడు కొణిజేటి బిక్షపతి ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెక్కొండ పిఎసిఎస్ చైర్మన్ మారం రాము,అడ్వకేట్ కొమ్ము రమేష్ యాదవ్,మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, గరికపాటి కృష్ణారావు, తోట సాంబయ్య, దేవనబోయిన వీరభద్రం, రావుల భాస్కర్ రెడ్డి, గరికపాటి శ్రీనివాస్, శాడ యాదవ రెడ్డి, ఈదునూరి వెంకటేశ్వర్లు, జుట్టుకొండ వేణుగోపాల్, సుదనపు ప్రభాకర్, నాదెండ్ల ప్రసాద్, బొడ్డుపల్లి రాజు, ఈదునూరి శ్రీనాథ్, వడ్డూరి సంపత్. పోలిశెట్టి చరణ్, కొట్టం దేవేందర్, బానోత్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి భౌతిక దేహానికి పీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి నివాళి...



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :** నెక్కొండ మండలం బంజరు పల్లి గ్రామ శివారు ధర్మతండకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు,మాజీ వార్డ్ మెంబర్ బోడ జితేందర్ సోదరుడు బోడ రవీందర్ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి రవీందర్ భౌతిక దేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరితోపాటు నెక్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కి అశోక్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి, బంజరపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్ర రాజు,కాంగ్రెస్ నాయకులు జనగాం వెంకటేశ్వర్లు, బోడా తిరుణాల్, రమేష్, చందర్లాల్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు...

పారిశుద్ధ్య సిబ్బందికి సన్మానం చేసిన ఎంపీడీఓ ఎండీ మొహాసిన్ బిన్ అహ్మద్...






**తరంగాలు అడవిదేవులపల్లి:** అడవిదేవులపల్లి మండల కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సిబ్బందితో కలిసి ఎంపీడీఓ ఎండీ మొహాసిన్ బిన్ అహ్మద్ జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులార్పించారు.అనంతరం స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా అమ్మ పేరుపై ఒక మొక్కను నాటారు.అదేవిధంగా గ్రామ పంచాయతీ అడవిదేవులపల్లిలో గ్రామ సభకు హాజరై మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం, లేబర్ బడ్జెట్, ప్రణాళిక తయారీ పై అవగాహణ కల్పించారు.అనంతరం స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టిన పారిశుద్ధ్య సిబ్బందికి శాలువా కప్పి ఘనంగా సత్కారించారు.ఈ కార్యక్రమంలో ఏపీవో సూరనాయక్, పర్యవేక్షకులు సయ్యద్ అమిర్, వెంకట్ రెడ్డి, అడవిదేవులపల్లి పంచాయతీ కార్యదర్శి పి. దుర్గయ్య, వై.ఉమ మహేశ్వర్, సీ ఓ అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కర్స్, ఉపాధి హామీ కూలీలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గోపాల డైరీ ఫామ్ లో మొక్కలు నాటిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య.

**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :** వన మహోత్సవాన్ని పురస్కరించుకొని మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా వరంగల్ జిల్లా నెక్కొండ మండలం గుండ్రపల్లి గ్రామంలోని బోళ్ల ఆనందయ్య యాదవ్ వ్యవసాయ క్షేత్రంలోనీ డైరీ ఫామ్ ఆవరణలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ జీవవైవిధ్య మహానంది జాతీయ అవార్డు గ్రహీత, ప్రముఖ వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య ఆధ్వర్యంలో బోల్ల ఆనందయ్య యాదవ్ చేతుల మీదుగా వేప,ఉసిరి,వెలగ, స్టార్ బెర్రీ,పనస,నూరు వరాలు,గులాబీ మొక్కలతోపాటు పూలు,పండ్ల మొక్కలు నాటారు.అనంతరం మహాత్మా గాంధీకి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జాతీయ అవార్డు గ్రహీత సమ్మయ్య మాట్లాడుతూ రైతులు పండించే పంటలతో పాటు ప్రతి ఒక్కరూ ఒక పాడి పశువు ను పెంచాలన్నారు.పాడి వల్ల వచ్చే ఆర్థిక లాభం రైతులకు ఒక ఎకరం భూమితో సమానం అన్నారు. అట్లాగే పర్యావరణం పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలునాటాలాన్నారు.పెరిగిన చెట్లు దుర్వాసనను ఆకర్షించుకుని మంచి



వాతావరణాన్ని గాలి, నీడ,ఫలములు మానవాళి ప్రాణ కోటి జీవరాశులకు అందిస్తాయన్నారు.

## వెంకంపేట గ్రామంలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



**తరంగాలు ప్రతినిధి/చెన్నూర్**
ఈరోజు చెన్నూరు మండలంలోని వెంకంపేట గ్రామంలోని గ్రామపంచాయతీ ఆఫీస్ లో మాత్మ గాంధీ జయంతిని పురస్కరించుకొని గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి చెన్నూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాడి రాజేందర్ ఆధ్వర్యంలో మరియు గ్రామ పెద్ద మనుషుల ద్వారా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.. గాంధీజీ అసలు పేరు మోహన్ దాస్ కరంచంద్ గాంధీ ఆంగ్లేయుల పాలననుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు. ప్రజలు అతన్ని మహాత్ముడని, జాతిపిత అని గౌరవిస్తారు. సత్యము, అహింసలు గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలు. సహాయ నిరాకరణ, సత్యాగ్రహము అతని ఆయుధాలు. కొల్లాయి కట్టి, చేత కర్రబట్టి, నూలు వడకి, మురికివాడలు శుభ్రం చేసి అన్ని మతాలూ, కులాలూ ఒకటే అని చాటాడు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సెక్రటరీ చైతన్య కుమారి, చెన్నూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జాడి రాజేందర్, మరియు నాయకులు రాజి రెడ్డి, శేఖర్ రెడ్డి, దుర్గం రాజబాపు, బొందయ్య, కేశవ రెడ్డి, రామిరెడ్డి, దుర్గం రవి, తిరుపతి, జాడి తిరుపతి, మేడ రాజు,బాపు, శ్రీను, అనిల్,బాడిశగండ్ల లింగయ్య, మరియు గ్రామ కార్యకర్తలు మరియు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ అడుగుజాడల్లో నడవాలి

**-అహింసా పద్ధతిలో దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహానుబావుడు మహాత్మ గాంధీ...**
**-మందమర్రి పట్టణ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా గాంధీ 155 వ జయంతి వేడుకలు**



**తరంగాలు ప్రతినిధి/చెన్నూర్:**



మందమర్రి పట్టణ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ155వ జయంతి ని మందమర్రి పాత బస్టాండ్ లోని ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో విలేజ్ మందమర్రి అంగన్వాడి కేంద్రంలో మహాత్మ గాంధీచిత్ర పటానికి పూలమాల వేసి నివాళులార్పించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని పేషెంట్స్ కి పండ్లు పంపిణి చేశారు . ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎండీ నయీమ్ మాట్లాడుతూ అహింసా పద్ధతిలో దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహానుబావుడు మహాత్మ గాంధీ అని వారి అడుగుజాడల్లో మనం అందరం నడవాలన్నారు.హింసతో ఏమి సాదించలేమని అహింసవాదం తోనే ఏదైనా సాధించవచ్చని నిరూపించి బ్రీటీష్ వాళ్ళ చెర నుండి దేశానికి స్వాతంత్రం తెచ్చి ప్రజల్లో మహాత్మగా పేరుగాంచిన జాతిపిత అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రేవెల్లి శ్రీకాంత్, నాయకులు శెనిగరపు సాగర్, శేఖర్, ప్రణయ్,భాస్కర్, సుధాకర్,చింటూ,తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలు పాల్గొన్న కౌన్సిలర్ పడిగెల రేణుక



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణం 23వ వార్డు ఇందిరానగర్ లో ఎంగిలిపూల బతుకమ్మ పండుగ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ పడిగెల రేణుక మాట్లాడుతూ తెలంగాణ ఆడబిడ్డలందరూ ఎంతో భక్తి శ్రద్ధలతో సంబరంగా జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగ ప్రకృతి సిద్ధమైన పూలను అన్నిటిని తెచ్చి బతుకమ్మగా పేర్చుకొని గౌరమ్మ తల్లిని కొలుచుకొని మహిళలందరూ బతుకమ్మ పండుగను జరుపుకుంటారు. మహిళలందరూ సుమంగళిగా ఉండాలని సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ గౌరమ్మ తల్లిది ఆశీర్వాదం ఉండాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరమేశ్వరి లక్ష్మి వెన్నెల ఉపేంద్ర కవిత లావణ్య హేమలత మంజుల ఎల్లమ్మ అనసూయ గౌరమ్మ పూజ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల సమగ్రాభివృద్ధికి పీ.ఎం.జే.యూ.జి.ఏ అమలు

**-అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్**
**-పీ.ఎం.జే.యూ.జి.ఏ గోడ ప్రతిని ఆవిష్కరించిన అదనపు కలెక్టర్**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
గిరిజనుల సమగ్రాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీ.ఎం.జే.యూ.జి.ఏ (ప్రధాన మంత్రి జన జాతీయ ఉన్నత గ్రామ అభియాన్) కార్యక్రమాన్ని ఖమ్మం జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు.బుధవారం అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ కలెక్టరేట్ లోని తన చాంబర్ లో పీ.ఎం.జే.యూ.జి.ఏ సంబంధించి రూపొందించిన గోడ ప్రతిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, గిరిజనుల సామాజిక ఆర్థిక పరిస్థితులను మెరుగుపరుస్తు, వారి జీవన ప్రమాణాలు పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం పీ.ఎం.జే.యూ.జి.ఏ పథకాన్ని ప్రవేశపెట్టిందని,దీనిని గిరిజనులు అధికంగా (50



శాతం కంటే ఎక్కువ) ఉన్న గ్రామాల్లో,50 శాతం కంటే ఎక్కువ ఎస్టీ గ్రామాలు ఉన్న ఆస్పిరేషనల్ జిల్లాలలో అమలు చేయడం జరుగుతుందని అన్నారు. పీ.ఎం.జే.యూ.జి.ఏ. క్రింద మారుమూల గిరిజన ప్రాంతాలకు ప్రత్యేక చొరవతో అవసరమైన వసతులను కల్పించి స్పష్టమైన మార్పు సాధన దిశగా కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. పీ.ఎం.జే.యూ.జి.ఏ క్రింద ఆవాస్ యోజన ఇండ్ల నిర్మాణం, గ్రామీణ్ సడక్ యోజన ద్వారా గిరిజన ప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధి,విద్యుత్ సౌకర్యం లేని గ్రామాలు,ఇండ్లను గుర్తించి వాటికి విద్యుత్ సరఫరా చేయడం,అవసరమైన నైపుణ్య శిక్షణ,వైద్య సంరక్షణకు చర్యలు,పర్యాటక ప్రాంతాల అభివృద్ధి,పాఠశాలల అభివృద్ధి, ఎమహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటు,మొదలగు కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎన్.విజయలక్ష్మి, సాంఘీక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు కే.సత్యనారాయణ, గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయ పరిపాలన అధికారి ఏ.నారాయణరెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారిణి అరుణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కుల వివక్షను నిర్మూలించడమే కెవిపిఎస్ లక్ష్యం

**-కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దూర్కే మోహన్**

**లతరంగాలు ప్రతినిధి/చెన్నూర్**
కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో (కేవీపీఎస్) 26వ ఆవిర్భావం దినోత్సవన్ని మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సంజీవయ్య కాలనీలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దూర్కే మోహన్ జెండా ఆవిష్కరించిచడం జరిగింది. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దూర్కే మోహన్ మాట్లాడుతూ.. 1998 అక్టోబర్ 2న ఆత్మగౌరవం సమానత్వం కుల నిర్మూలన లక్ష్యాల సాధన కోసం అంటరానితనం కుల వివక్ష కు వ్యతిరేకంగా ఒక చారిత్రక వసరంగా కేవీపీస్ ఏర్పడిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కుల వివక్ష అంటరానితనంపై వందలాది గ్రామాల్లో వేలాదిమంది కార్యకర్తలచే సర్వేలు అధ్యయనాలు నిర్వహించి సుమారు128 రకాల కుల వివక్ష రూపాలను వెలికి తీసిందన్నారు వందల సంఘాల ఐక్యం చేసిందని ఆయన అన్నారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ ఏర్పాటు కోసం



దశలవారీగా పోరాటాలు నిర్వహించి జస్టిస్ పున్నయ్య కమిషన్ సాధించిన ఘన చరిత్ర కెవిపిఎస్ సంఘానికి దక్కిందన్నారు. 2004 నుండి 2013 వరకు సుమారు 10 ఏండ్లు దళిత గిరిజన జనాభా దామాషా ప్రకారం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు కేటాయించాలని చట్టం చేయాలని కెవిపిఎస్ అనేక సంఘాలు కలుపుకొని పోరాడి 2013లో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం సాధించింది అన్నారు. మంచిర్యాల జిల్లాలో దళితులపైన జరిగిన దాడులు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా రజిలేని పోరాటాలు ఉద్యమాలు నిర్వహించి బాధితుల పక్షాన నిలబడిందన్నారు. సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచాలని అనేక పోరాటాలు సర్వేలు నిర్వహించామన్నారు. దళితులపై జరుగుతున్న దాడులకు అరికట్టేందుకు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు కై పోరాడుతున్నామన్నారు. కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ప్రభుత్వాలు రక్షణ కల్పించాలని పరువు హత్యలకు అరికట్టాలని ఉద్యమాలు నిర్వహించిందన్నారు. చర్మకారులు డప్పు కళాకారులు సమస్యలు సాధన కోసం ఉద్యమించింది అన్నారు. స్వాతంత్రం వచ్చి 77 ఏళ్లు దాటిన నేటికీ గ్రామాల్లో పట్నాల్లో కుల వివక్ష విలాయతాండమౌతుందన్నారు వీటిని అరికట్టాల్సిన పోలీసులు ప్రభుత్వాలు పట్టించుకోక పోవడం వల్ల ఇంకా దళితులపై దాడులు కొనసాగుతున్నాయి ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకురాలు దాసరి రాజేశ్వరి, కెవిపిఎస్ నాయకులు, కాలనీవాసులు రాజు, అఖిల్, రవి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్తు బంగారు బాటలో పయనించాలి

**-ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
కారేపల్లి :గిరిజన విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్తు బంగారు బాటలో పయనించడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక రకాల వసతి సౌకర్యాలు కల్పించి వారి విద్యాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని వైరా శాసనసభ్యులు రామదాస్ నాయక్ అన్నారు. బుధవారం నాడు కారేపల్లి మండలంలోని రేలకాయల పల్లిలో నూతనంగా నిర్మాణం చేపట్టి పూర్తయిన ఈఎంఆర్ఎస్ భవనమును భారత ప్రధాని నరేంద్ర సింగ్ మోడీ దార్తి జన జాతీయ గ్రామ్ ఉత్కర్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈఎంఆర్ఎస్ భవనమును ప్రారంభించిన అనంతరం ఈఎంఆర్ ఎస్ కళాశాలలో ఏర్పాటుచేసిన మాట్లాడుతూ 2021 సంవత్సరంలో అప్పటి ప్రాజెక్టు ప్రాజెక్టు అధికారి విపీ గౌతమ్ గిరిజన విద్యార్థినీ విద్యార్థుల విద్యపై మక్కువ కలిగేలా మారుమూల ప్రాంతంలో ఈ ఏం ఆర్ ఎస్ పాఠశాల నిర్మాణానికి భూమి సేకరణ చేయాలని ఆదేశించారని రేలకాయలపల్లిలోని గ్రామాల రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈఎంఆర్ఎస్ పాఠశాల నిర్మాణానికి వారి యొక్క సొంత భూములను దానం చేశారని, 22వ సంవత్సరంలో భూమి పూజ చేయడం జరిగిందని పూర్తిస్థాయిలో అన్ని సౌకర్యాలతో ఈరోజు ప్రధానమంత్రి చేత ప్రారంభించడం జరిగిందన్నారు. ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడే గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం నవోదయ పాఠశాలలు నిర్మాణం చేపట్టి ఎందరో గిరిజన విద్యార్థిని విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో విద్యాబుద్ధులు నేర్పించడం జరిగిందని ఈ పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులు పెద్దపెద్ద ఉద్యోగాలు చేస్తున్నారని అన్నారు. గిరిజన విద్యార్థుల సంక్షేమం కోసం ఇక్కడ నిర్మించిన పాఠశాలలో ఏది తక్కువ కాకుండా అన్ని వసతులు కల్పించామని విద్యార్థులు బాగా చదువుకొని



వృద్ధిలోకి రావాలని అన్నారు. అలాగే 25 సంవత్సరాలుగా వెనుకబడిన ప్రాంతాన్ని త్వరలో అభివృద్ధి జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటామని ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రి కావాలని గిరిజనులు కోరుతున్నందున రాష్ట్ర మంత్రుల ను సంప్రదించి తప్పనిసరిగా పిహెచ్సి నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని, పాఠశాల కొరకు భూమి దానం చేసిన రైతులకు ప్రభుత్వం ద్వారా బోర్లు కరెంటు వారు అడిగింది తప్పనిసరిగా ఇప్పించడానికి కృషి చేస్తానని అన్నారు.అనంతరం బి.రాహుల్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలలోని గిరిజన విద్యార్థినీ విద్యార్థుల కొరకు 35 కోట్ల వ్యయంతో ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు అన్ని వసతి సౌకర్యాలతో ఈ ఎం ఆర్ ఎస్ కళాశాలను నిర్మించడం జరిగిందని,దసరా సెలవులు కాగానే తనికెళ్ల నుండి రేలకాయలపల్లి ఈఎంఆర్ఎఫ్ పాఠశాలకు విద్యార్థినీ విద్యార్థులను తరలించి వారికి చదువుతోపాటు సంస్కృతి సాంప్రదాయాలు ప్రకృతి పరంగా అనేక అంశాలు వ్యవసాయానికి సంబంధించిన అంశాలు అలాగే వివిధ క్రీడలలో తర్ఫీదు ఇచ్చి విద్యార్థినీ విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు నిష్ణాతులైన ఫ్యాకల్టీలను నియమించడం జరిగిందని అన్నారు.అలాగే గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆశ్రమ పాఠశాలలు వసతి గృహాలు పోస్ట్మెట్రిక్ హాస్టల్లో ప్రీమెట్రిక్ హాస్టల్ లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు మెనూ ప్రకారం చక్కటి భోజనంతో పాటు వారి చదువు పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నామని అన్నారు. గిరిజన విద్యార్థిని విద్యార్థుల చదువు పట్ల ఎక్కడా తక్కువ కాకుండా 24 గంటలు ఐటిడిఏ అధికారులతో పాటు హెచ్ఎంలు వార్డెన్లు,ఉపాధ్యాయులు పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి విద్యాబుద్ధులు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని,అందుకు విద్యార్థులు తప్పనిసరిగా సమయానుకూలంగా చదువుకొని మంచిర్యాంకులు సాధించి మీ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మీ గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని అన్నారు. అంతకుముందు గాంధీ జయంతి సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అలాగే విద్యార్థిని విద్యార్థుల చేత సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.భూదానం చేసిన రైతులకు చిరు సత్కారం చేశారు.ఈ కార్యక్రమంలో గురుకులాల అడిషనల్ సెక్రటరీ చంద్రశేఖర్,కళాశాల ప్రిన్సిపాల్ నాగేశ్వర రావు,తాసిల్దార్,ఎంపీడీవో,ప్రజా ప్రతినిధులు,కళాశాల ఫ్యాకల్టీలు,విద్యార్థినీ విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ ఆశయాలను కొనసాగిద్దాం.

-ఆముదాలపల్లి మల్లేశం గౌడ్
కాంటెస్ట్ ఎమ్మెల్యే



**తరంగాలు/పరకాల**
పరకాల నియోజకవర్గం లోని లక్ష్మీపురం గ్రామంలో బీసీ సంక్షేమ సంఘం పరకాల మండల అధ్యక్షులు పుట్ట ఓంకార్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి పరకాల నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ప్రజలను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా మల్లేశం గౌడ్ మాట్లాడుతు ప్రపంచానికి అహింస, సత్యాగ్రహాన్ని ప్రభోదించి, శాంతిమంత్రమే హక్కుల సాధనకు పోరాటమార్గమని నిరూపించి, చేతిలోని భగవద్గీత ఈ దేశానికి ఊతమని ఉదహరించి, స్వతంత్ర భారతం కోసం ఆంగ్లేయులను ఎదురించి, భరతమాత సంకెళ్లు తెంచిన మన జాతిపిత మహాత్మా గాంధి అని మల్లేశం గౌడ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎర్రబోయిన తిరుపతి, పల్లెబోయిన రమేష్, దండ్రి శంకర్, గాలి స్వామి, పల్లెబోయిన భాస్కర్, పల్లెబోయిన నరసయ్య, పిన్నింటి నారాయణరావు, పల్లెబోయిన ఐలయ్య, పల్లెబోయిన బొందయ్య, వైనాల రాములు, గంగబోయిన రవీందర్, ఆముదాలపెల్లి శ్రీనివాస్, పల్లెర్ల రవితేజ, బొలిపెల్లి ప్రభాకర్, బొల్లిపల్లి మల్లయ్య, మంగళపల్లి సాంబయ్య, చెల్పూరి భాస్కర్, రాజయ్య, దొడ్డిపల్లి భాస్కర్, మంగళపల్లి మహేష్, చిలువేరు తిరుపతి, చిలివేరు కుమార్, పుట్ట ఉప్పలమ్మ, మంగళపల్లి కమల, పట్టెం సరోజన, మంగళపల్లి లచ్చమ్మ, మంగళపల్లి రాధ,



చిలివేరి రాధ, మంగళపల్లి కొమరమ్మ, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు ఇద్దరు బలి



**తరంగాలు/ ఆత్మకూర్**
పరకాల నియోజకవర్గం లోని ఆత్మకూరు మండలం చౌల్లపల్లి గ్రామానికీ చెందిన ఇటుకాల నిర్మల మరియు సోలెంకే రామ బుధవారం రోజున పిడుగుపాటుతో ప్రమాదవశాత్తు మృతి చెందిన కుటుంబ సభ్యులను పరామర్శించిన పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి మీకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చాడు

## రామన్నగూడెం శ్రీకృష్ణ మందిరంలో బతుకమ్మ సంబరాలు

-వరుణుడి రాకతో మురిసి పరవశించిపోయిన ఆడపడుచులు



**నర్సింహులపేట -తరంగాలు**
రామన్నగూడెం గ్రామంలో ఆడపడుచులు ముస్తాబయి వెంకమ్మచెరువు వద్దకు బయలుదేరే సమయంలో వరుణుని రాకతో మహిళలు చెరువు దగ్గరికి వెళ్లే వీలు లేక రామన్నగూడెం గ్రామంలో శ్రీకృష్ణ మందిరంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. మహిళామణుల పండుగగా పిలుచుకో నే బతుకమ్మలో సందడిగా ఆడి పాడారు. బతుకమ్మ పండగల మొదటి రోజైన ఎంగిలిపు బతుకమ్మ వేడుకలు ఘనంగా శ్రీకృష్ణ మందిరంలో జరిపారు. తీరొక పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మల చుట్టూ చేరి మహిళలు ఆడు పాడారు. తెలంగాణలో మహిళలకు మహా ఇష్టమైన పండుగ బతుకమ్మ వేడుక. ఆదిపరాశక్తిని ఆర విరిసిన సుమాల్లో దర్శిస్తూ పరవశించిపోయారు. గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కలామ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహనీయుల జయంతి వేడుకలు...



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ:-**
వరంగల్.జిల్లా.నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో కలామ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహనీయులు జాతిపిత మహాత్మ గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జాతిపిత మహాత్మ గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎండి భాషమీయ,పరికి మధుకర్, మాట్లాడుతూ మన దేశానికి ఎంతో సేవ చేసినా మహనీయుల జయంతి వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.వారిని ఆదర్శంగా తీసుకొని దేశ ప్రజలు,యువకులు వారి బాటలో నడవాలని అన్నారు.మనిషి పుట్టుక చావు సహజమని బ్రతికున్నంత కాలం చేసే పనులే మనిషి మరణాంతరం గుర్తింపు తెస్తుందని అన్నారు. దేశంకోసం.నిస్వార్ధంగా ప్రజలకు సేవనందించినటువంటి మహనీయులని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కలామ్స్ ఫౌండేషన్ లీగల్ అడ్వైజర్ ఉడుగుల రాజు, ఉపాధ్యక్షులు పోగుల అశోక, పప్పు శ్రీపాల్ రెడ్డి,గుల్లపెల్లి స్వామి,సమ్మెట బిక్షపతి,నగేష్, కృష్ణ,కుక్కల రాజు, గుల్లపెల్లివెంకన్న, గుల్లపెల్లి అజయ్, పులి రాజ్ కుమార్, కోయడి ప్రకాష్, అందే యాకరాజు, బూమ్ బత్తుల రాజు, దొమ్మటి సురేష్, కాసాని రాజ్ కుమార్,సమ్మెట శ్రీకాంత్,సమ్మెట రాజు, తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ హై స్కూల్ వరంగల్ ఒలంపియాడ్ బ్రాంచ్ లో ముందస్తు బతుకమ్మ,దసరా సంబరాలు




**తరంగాలు ప్రతినిధి /వరంగల్ :**
నారాయణ హై స్కూల్ వరంగల్ ఒలంపియాడ్ బ్రాంచ్ నక్కలగుట్ట నందు పాఠశాల ప్రిన్సిపాల్ వంగల అలేఖ్య ఆధ్వర్యంలో ఘనంగా ముందస్తు బతుకమ్మ దసరా వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నారాయణ స్కూల్స్ డీజీఎం రిజ్వానా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ పండుగ అంటే మహిళలకు బతుకమ్మ గుర్తుకొస్తుందని తెలియజేశారు,మహిళలు బతుకమ్మ పండుగను సంప్రదాయంగా పూలనే దైవంగా కొలిచే ఏకైక పండుగ బతుకమ్మ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణ స్కూల్స్ కోఆర్డినేటర్స్ సాయి కృష్ణ, హారిక,శిరీష, ఏవో నాగరాజు, పిఈటి చిర్ర సుమన్ గౌడ్ తదితర ఉపాధ్యాయులు,తదితరులు ఉన్నారు.

## మోహన్ దాస్ కరంచంద్ మహాత్మ గాంధీ జయంతి..



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-**
గాంధీ జయంతి వేడుకల సందర్భంగా నర్సంపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది.సుదర్శన్ రెడ్డి.ఆదేశాల.మేరకు.చెన్నారావుపేట మండల బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ యువజన నాయకులు కంది కృష్ణ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో ఆ మహానీయుడైన మహాత్మా గాంధీ.జయంతి వేడుకలు ఘనంగా జరపడం జరిగింది. చేన్నరావుపేట మండల కేంద్రానికి పోలీస్ స్టేషన్ కు నూతనంగా విచ్చేసిన ఎస్ ఐ రాజేష్ రెడ్డి. ని మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపిన టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యువజన నాయకులు' కంది కృష్ణా చైతన్య రెడ్డి.కార్యక్రమంలో మాజీ జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మహమ్మద్ రఫీ, మండల పార్టీ ఉపాధ్యక్షులు కుసుమ నరేందర్, గ్రామ పార్టీ అధ్యక్షులు కందకట్ల సాంబయ్య, మండల యూత్ అధ్యక్షుడు మూడు రమేష్, మాజీ కోఆప్షన్ సభ్యులు గఫర్,మండల నాయకులు ఎడ్ల మల్లయ్య,గుగులోత్ రాజేందర్, ముత్యం సాంబయ్య, లక్ష్మణ్,రమేష్ ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ' కుసుమ నరేష్ . మండల యూత్ అధ్యక్షులు మూడు రమేష్ మండల నాయకులు సాధు నర్సింగం. నర్మెట్ట సాంబయ్య. యూత్ నాయకులు ఉప్పునూతల రాజు. సోషల్ మీడియా మండల ఇన్చార్జ్ సుమన్ రాథోడ్. లక్ష్మణ్. రమేష్. రాజశేఖర్. సాయి. దీపక్. ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు..

## ఆడ బిడ్డలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెల్పిన కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



**తరంగాలు/ ఆత్మకూర్**
పరకాల నియజకవర్గంలో ఆత్మకూరు గ్రామంలోని బతుకమ్మ పండుగ వేడుకల్లో పరకాల శాసన సభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి తో కలిసి పాల్గొని ఆడ బిడ్డలందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా



వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో ఎన్నో పండుగలు ఉన్నాయని, వాటిలో అత్యంత సందడిగా, ఆసక్తిగా, ఉత్సాహంగా, కలర్‌ఫుల్‌గా, ఆకర్షణీయంగా, భక్తి ప్రపత్తులతో జరిగే పండుగ బతుకమ్మ అని, పూలనే దేవతగా కొలిచే బతుకమ్మ పండుగ, తెలంగాణ ఆత్మగౌరవానికి, ప్రత్యేక సాంస్కృతిక అస్తిత్వానికి ప్రతీకగా నిలిచిందని, 'ప్రపంచంలోనే ఆడ బిడ్డలు పువ్వులను పూజించే సంస్కృతి మన రాష్ట్రంలోనే వుందని, ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభమై సద్దుల బతుకమ్మతో ముగిసే ఈ తొమ్మిది రోజుల పండుగను పల్లెలు, పట్టణాలు బేదం లేకుండా ఆటా పాటలతో ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని కోరారు. మహిళా సంక్షేమం అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు మహిళా సాధికారతను పెంపొందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాయని, తెలంగాణ ప్రజలందరి బతుకుల్లో వెలుగులు నింపుతూ, మరింతగా సుఖ సంతోషాలతో జీవించేలా దీవించాలని అమ్మ వారిని కోరుకుంటూ, ఈ బతుకమ్మ పండుగ కు పోటీలను నిర్వహించి బహుమతులను ఇనగాల చారిటబుల్ ట్రస్టు ద్వారా ఇస్తామని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆడపడుచులు తదితరులు పాల్గొన్నారు.

## చల్లాపర్తి గ్రామం బొడ్రాయి దగ్గర బతుకమ్మ సంబరాలు జరుపుకుంటున్న గ్రామ మహిళలు..



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-**
గ్రామపంచాయతీ కార్యదర్శి కావ్య సిబ్బంది గుండెబోయిన శ్రీను కారోబార్ సుదర్శన్ ఆధ్వర్యంలో సాయంత్రం 6 గంటలకు మొదలుకొని 9 గంటల వరకు గ్రామంలో ఉండబడినటువంటి మహిళా సంఘాలు కుల సంఘాలు కలిసి డిజియో పాటలతో నాట్యాలతో ఆడుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీఏ గుండెబోయిన లక్ష్మీదేవి గన్న జానకి నల్ల రేణుక రడం రజిత గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇతర పార్టీ నాయకులు వార్డు మెంబర్ షింకేసి మహేందర్ గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు సాంబయ్య ఉప సర్పంచ్ కోటగిరి భాస్కర్ దూలం సురేష్ దూలం తిరుమలేశా తదితరులు పాల్గొని బతుకమ్మ సంబరాలను విజయవంతం చేసినారు..

## ఎంగిలి పూవుల బతుకమ్మను విజయవంతం చేసిన నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచి యమునా రంజిత్ రెడ్డి..



**తరంగాలు/ నర్సంపేటఆర్సీ :-** నెక్కొండ మండల కేంద్రంలోని ఎంగిలి పువ్వు బతుకమ్మను విజయవంతంగా నెక్కొండ ఆడపడుచులు ఆడుతూ పాడుతూ బతుకమ్మను విజయవంతంగా సాంబ రాలను జరుపుకుంటున్న నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ యమునా. తాను బతుకమ్మ ఆటలు. ఆడుతూ పాటలు పాడుతూ మహిళలను ఉత్తేజపరిచింది.ఈ కార్యక్రమంలో ఎక్కడ మండల కేంద్రానికి చెందిన మహిళలు చిన్నారులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

## జాతిపిత మహాత్మాగాంధీ కి నివాళులు అర్పించిన

### -మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు





**తరంగాలు/పరకాల**

జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా బుధవారం రోజున పరకాల మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మండల పరిధిలోని పోచారం గ్రామ పంచాయతీ లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు మాట్లాడుతూ గాంధీజీ ఆశయాల మేరకు ప్రభుత్వం గత 15 రోజుల నుండి గ్రామాలలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అలాగే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరం లో చేపట్ట బోయే పనులను గుర్తించడానికి గాను గ్రామ సభ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నుండి కార్యక్రమ ప్రత్యేక అధికారి టీ శ్రీనివాసస్వామి, ఈసీ రజనీకాంత్, పంచాయతీ కార్యదర్శి యం. శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ మురళి ఎ.యన్.యం, ఆశాలు, అంగన్వాడీ టీచర్లు, రేషన్ డీలర్, విఓఏ మాజీ యంపీటీసీ కోరె రమేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మమతా నగర్ లో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు.



**తరంగాలు/పరకాల**

పరకాల పట్టణంలోని పదోవ వార్డు మమతా నగర్ కాలనీలో కౌన్సిలర్ పసుల లావణ్య రమేష్ ఆధ్వర్యంలో ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల పురపాలక సంఘ చైర్మన్ సోధా అనిత రామకృష్ణ మరియు పురపాలక సంఘం కమిషనర్ పాల్గొని కాలనీవాసులతో బతకమ్మ సంబరాలు లో పాల్గొని ఆటపాటలతో కోలాటాలతో అలరించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమ స్ఫూర్తిని పెంచిన పండుగ బతుకమ్మ పండుగ అని తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అలాంటి బతకమ్మ పండుగలో మొదటి పర్వం ఎంగిలిపూల బతుకమ్మ వేడుకల్లో మమతా నగర్ లో కాలనీ వాసులతో కలిసి మహిళా మణులంతా రంగురంగుల పూలతో బతకమ్మలను ఎంతో అందంగా పేర్చి పువ్వులను పరమ పవిత్రంగా పూజించే పండుగ మన బతుకమ్మ పండుగ నేటి నుండి అక్టోబరు 10వ తేదీ వరకు అలరిస్తూ బతకమ్మ దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కౌన్సిలర్ పసుల లావణ్య రమేష్ లు మమత నగర్ కాలనీలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకల్లో భాగంగా సహజ సిద్ధమైన పూలతో తయారు చేసిన బతుకమ్మలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, బహుమతులను పరకాల మున్సిపల్ కమిషనర్ చేతిలో మీదుగా విజేతలకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మమతా నగర్ కాలనీ వాసులు మహిళలు ప్రజా ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జయంతి.



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-**

నేడు మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని చెన్నారావుపేట మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మా గాంధీ గారికి పూలమాలతో వేయడం జరిగింది ఇట్టి కార్యక్రమమునకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీవాణి. సూపరిండెంట్ ఆయిశాపర్వీ సీనియర్ అసిస్టెంట్ నరేందర్ టైపిస్ట్ రజిత గ్రామపంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు రమేష్ సందీప్ ప్రణవ్ మరియు అటెండర్లు నీలా సారంగం హాజరై ఘనంగా జయంతి కార్యక్రమాన్ని నిర్వహించ నైనది నైనది

## ఒక కుటుంబ నికి చెందిన పెద్దా దిక్కును కాపాడిన వరంగల్ ఇంతజార్ గంజ్ పోలీసులు







కేరళ రాష్ట్రానికి చెందిన సౌమ్య, మను భార్యాభర్తలిద్దరూ తమ పదేళ్ల పాప తోటి కురవి మండల కేంద్రములో సిద్ధార్థ స్కూల్లో ప్రైవేటు టీచర్లుగా పని చేస్తూ వాళ్ళ పాపను అదే స్కూల్లో చదివించుకుంటూ పనిచేస్తున్నారు, క్రమంలో అక్కడ వాళ్లకి ఇచ్చే జీతం సరిపోక వరంగల్ లో ఇంకా ఏదైనా స్కూల్లో ఉద్యోగం చూసుకుందామని గత నాలుగు రోజుల లాడ్జిలో ఉంటూ తిరుగుతుండగా ఎటువంటి ఉద్యోగం దొరక పోయేసరికి కనీసం లాడ్జిలో రెంట్ కట్టె డబ్బులు కడదామన్నా డబ్బులు లేక ఆర్థిక ఇబ్బందులతో మనస్థాపన గురైన అతను తను చనిపోతున్నాను సూసైడ్ చేసుకుంటున్నానని తమ ఊరు కేరళ వాళ్లకి మెసేజ్ పంపి తన బాడీ గురించి కాజీపేటలో వెతకమని మెసేజ్ పంపినాడు, వెంటనే విషయం తెలుసుకున్న అతని భార్య ఇంతే జార్ గంజ్ పోలీస్ స్టేషన్ రాగా వెంటనే స్పందించిన సీఐ మచ్చ శివకుమార్ బ్లూ కోర్ట్ పెట్రో కార్ లో ఆమెతో పాటు పంపించి వెతికించగా దేశయ్ పేటలోని చిన్న వడ్డేపల్లి చెరువు దగ్గర నిరాశగా ఆత్మహత్య చేసుకుందామని ఆలోచిస్తూ కూర్చొని ఉండగా స్టేషన్ సిబ్బంది ఎడ్ల రవి మరియు సదానందం లు మను అతనిని గుర్తించి పట్టుకొని అతని భార్యకి అప్పగించినారు తర్వాత సిఐ శివ కుమార్ వాళ్ళ ఇద్దరికీ కౌన్సిలింగ్ ఇచ్చి కొన్ని డబ్బులు వారి చేతిలో పెట్టి మళ్ళీ వారి ఊరు వెళ్లడానికి రైల్వే స్టేషన్లో దింపడం జరిగింది కేరళ చెందిన ఆమె తెలంగాణ పోలీసులకి కృతజ్ఞతలు తెలిపినది

## ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ జగదీష్ కు జాతీయ అవార్డ్ .








**-మానవహక్కుల, సామాజిక న్యాయా అవార్డ్ అందుకున్న న్యూరో సర్జన్ ప్రజా డాక్టర్ జగదీష్.**

**-అమ్మ చేతులతో అవార్డ్ అందుకున్న అదృష్టవంతుడు డా.జగదీష్ బాబు.**

**-ఆనంద భాష్పాలతో అమ్మ కాళ్ళు కడిగిన మీ గొప్పతనం .**

**తరంగాలు/ఖమ్మం టౌన్/**

సభ్యసమాజానికి తలమానికం అయ్యింది.తల్లి దయాదాక్షిణ్యాలతో ఎదిగి మనిషిగా మలచబడ్డ మహోన్నత వ్యక్తిత్వం కలిగిన డా.జగదీష్ బాబు .మమత హాస్పిటల్లో న్యూరో సర్జన్ గా,హెచ్.ఓ.డి.,ప్రొఫెసర్ గా,పదివేల ఆపరేషన్స్ విజయవంతంగా చేసి, ఎందరికో ప్రాణాభిక్ష పెట్టిన మీ నిపుణత ప్రశంసనీయం.వైద్యరంగంలో మీ సేవలు వెలకట్టలేనివి. సామాజిక స్పృహ నర నరాన జీర్ణించుకున్న మీ హృదయం స్పందన ఎందరో పెదరోగుల హృదయాల్లో నిలిచి పోయింది.మమత హాస్పిటల్ యాజమాన్యం మీ ప్రావీణ్యం గుర్తించి ప్రజా డాక్టర్ గా పరిచయం చేసిన తీరు. అభినందనీయం. ప్రాణ భయం నిండి,చివరి మజిలీ అనుకున్న పేద రోగులు మీ చేత జటిలమైన శస్త్రచికిస్సలు చేయించుకొని,మీకు తమ జీవితాలు రుణపడి ఉన్నాయి అని ఎందరో దీర్ఘాశ్వాసతో చేతులెత్తి మీ దయార్ద్ర హృదయానికి నమస్కరించుకొని తృప్తిపొందిన పేదలు కోకొల్లలు. న్యూరో ప్రొఫెసర్ గా,మీ సేవలు, మరువరానివి. ఎలాంటి అవార్డులు పొందటానికైనా మీరు అర్హులే అనేది,సుస్పష్టం. కంటినిండా నీరు కమ్మి, జీవితం చివరి దశకు చేరింది అని రోధించిన, రోగులు, ఆంధభాష్పాలతో అడుగులు వేస్తున్న పేషేంట్లు,వారి కుటుంబాలు యావత్తు మీ రుణం తీర్చుకోలేము అని,ముకులిత హస్తాలతో ఋణపాశం తీర్చుకుంటున్న పేద వారి,కుటుంబాలు. 30సెప్టెంబర్2024 నాడు మీకు రవీంద్ర భారతిలో ఇవ్వబడ్డ జాతీయ అవార్డు మానహక్కులు,సామాజిక న్యాయం అనే ప్రతిష్టాత్మక అవార్డ్ మీ అమ్మ చేతుల మీదుగా పొందటం ఆరుదుగా కొందరికే అందే సౌభాగ్యం. ఎంతో గొప్ప స్థాయికి మీరు ఎదగాలి అనుకున్న మీ అమ్మ కోరిక, కళ్లనుండి కారిన ఆనందభాష్పాలే సాక్షం.అమ్మ పాదాలు తాకి,అవార్డులు రావడానికి అసలు కారణం మీరే అని చెప్పగలిగిన అవకాశం మీకు దక్కడం అతిపెద్ద అవార్డ్.రోజుకూలి అయిన అమ్మ తన కష్టంతో,కసితో,మీకు విద్యాబుద్ధులు నేర్పించి,మీ ఎదుగుదల చూసి,తన్నుతాను మరిచి తన్మయత్వం పొంది ఉంటారు మీ అమ్మగారు.అదృష్టం మూటగట్టుకున్న అమ్మ ఆనందం రవీంద్ర భారతిలో పొందిన మీ అవార్డ్ కన్నా వేయి రెట్లు విలువైనది.రోజు కూలి బిడ్డ రాటుదేలిన వైద్యుడుగా ప్రశంసలు అందుకుంటుంటే, కళ్లారా చూసుకున్న అమ్మ కనుపాపలు కాంతి నిండిన జ్యోతి గా,హృదయం లోని చీకటిని చీల్చి వుంటాయి. మీ చేతిలో ఉన్న ప్రతిభ మీకు మరెన్నో పురస్కారాలు అందించాలని. ఆకాంకిస్తూ, అభినందనలు .

## గాంధీజీ చూపిన మార్గం భవిష్యత్ తరాలకు ఆదర్శం

**-కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా గాంధీ 155 వ జయంతి వేడుకలు...**



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :**

నర్సంపేట పట్టణంలో గాంధీ విగ్రహం వద్ద మహాత్మా గాంధీ 155 వ జయంతి వేడుకలను నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్,వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావు,కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య,కౌన్సిలర్ ఎలకాంటి విజయ్ మాట్లాడుతూ..భారతదేశాన్ని 150 సంవత్సరాలకు పైగా పరిపాలించిన బ్రిటిష్ వారిని సత్యం,అహింస,సత్యాగ్రహం అనే నినాదాలతో భారతదేశంలోని అన్ని వర్గాల ప్రజలను ఏకతాటిపై నడిపించి బ్రిటిష్ పాలన నుండి విముక్తి కల్పించి స్వతంత్రం తీసుకొచ్చిన మహా నాయకుడు జాతిపిత మహాత్మా గాంధీ అని అన్నారు.మహాత్మా గాంధీ చూపిన మార్గం భవిష్యత్తు తరాలకు ఆదర్శమని,ప్రపంచం భారతదేశాన్ని శాంతియుత దేశంగా చూడడానికి కారణం మహాత్మా గాంధీ అనుసరించిన అహింసా విధానమే అని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్ర యాకూబ్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబ రెడ్డి, నర్సంపేట పట్టణ మాజీ సర్పంచ్, రజనీ భారతి, కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు మసూద్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, నర్సంపేట పట్టణ మహిళా అధ్యక్షురాలు నూనె పద్మ,సీనియర్ నాయకులు బాబురావు,మాజీ వార్డు మెంబర్ గాజుల రమేష్,సీనియర్ నాయకులు నరసింహారెడ్డి,నాడెం నాగేశ్, దూడల సాంబయ్య,బీరం భాస్కర్ రెడ్డి. అప్పల శ్రీకాంత్, మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు రమాదేవి, పట్టణ మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిలు వేల్పుల శ్రీలత,గద్ద జ్యోతి, ఉపాధ్యక్షురాలు సునీత, దేశి లక్ష్మి, హనుమకొండ ఆనంద్, సాయి పటేల్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు ఉత్తంకుమార్, మహిళా నాయకురాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్ లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు





**శేరిలింగంపల్లి తరంగాలు**
మియాపూర్ డివిజన్ పరిధిలోని మక్తా మహబూబ్ పేటలో గల గాంధీ విగ్రహం వద్ద మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా జాతి పిత ,బాపూజీ మహాత్మ గాంధీ 155 వ జయంతి వేడుకలలో కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, శ్రీ రాగం నాగేందర్ యాదవ్ డీసీ శ్రీ మోహన్ రెడ్డి తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని ,గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ,జాతిపితకు ఘన నివాళ్లు అర్పించి ,గాంధీ జయంతి శుభాకాంక్షలు తెలియచేసి, పారిశుధ్య కార్మికులను సత్కరించి,పి ఎస్ ఈ చైర్మన్ ఆరెకపూడి గాంధీ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పి ఎస్ ఈ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఈ రోజు అహింస దినోత్సవం కూడా అని పేర్కొనడం జరిగినది, అహింస ఆయుధంగా, సత్యం, ధర్మం, సైన్యంగా స్వాతంత్ర పోరాటానికి దిక్సూచి మహాత్ముడు అని ,వారి జీవనమే జాతికి సందేశం అని, ప్రతి పేదవాడి పెదాలపైన చిరునవ్వు చూడాలనే సంకల్పంతో వారి మార్గంలో పయనిస్తూ, వారి ఆశయాలను ఆదర్శాలను కొనసాగిస్తుందని స్పష్టం చేశారు . ప్రతి ఒక్కరూ



మహాత్ముడు చూపిన బాటలో నడవాలని ఆయన ఆకాంక్షించారు. అహింస మార్గం లో గాంధేయమార్గం లో దేశానికి స్వాతంత్రం సాధించిన మహాత్ముడు గాంధీ అని చెప్పడం జరిగినది చేత కర్రబట్టి, నూలు వడకి, మురికివాడలు శుభ్రం చేసి, అన్ని మతాలు , కులాలు ఒకటే అని చాటి, ఆ మహాత్ముడు రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని భారత దేశం నుండి పారదోలి దేశానికి స్వాతంత్ర్యాన్ని అందించిన మహానుభావుడు గాంధీ అని పి ఎస్ ఈ చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది. బుధవారం స్వాతంత్రం అనుభవిస్తున్నామంటే అది ఆ మహాత్ముడి కృషి ఫలితమే అని సత్యాగ్రహం ,అహింస ,నిజాయితీ వంటి మార్గాలను ఎంచుకొని అటువైపుగా ప్రజలను భాగస్వామ్యం చేసి మన దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన గొప్ప మహెూన్నత వ్యక్తి మహాత్మా గాంధీ అని గౌరవ పి ఎస్ ఈ చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ తెలియచేసారు. మహాత్ముడు చూపిన బాటలో అందరు నడవాలని,గాంధీ చూపిన మార్గంలో యువత ముందుకు సాగాలి అని పి ఎస్ ఈ చైర్మన్ ఆరెకపూడి గాంధీ పిలుపునివ్వడం జరిగినది . శాంతియుత మార్గం ద్వారానే ఏదైనా సాధించవచ్చు అని , ప్రతి ఒక్కరు మహాత్ముడి ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగినప్పుడే దేశం సర్వోన్నతి చెందుతుంది అని పి ఎస్ ఈ చైర్మన్ ఆరెకపూడి గాంధీ తెలియచేసారు. పారిశుధ్య కార్మికులను శాలవతో సత్కరించి, పూల మొక్కలు అందచేసి , మొక్కలు నాటడం జరిగినది ,ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతతో మొక్కలు నాటి సంరక్షించాలని పి ఎస్ ఈ చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నీలం రవీందర్ ముదిరాజ్, ఎం ఓ హెచ్ రవి కుమార్ , పి ఆర్ పి కనకరాజు, మహేష్ ,నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆదిత్య పాఠశాల లో ఘనంగా బతుకమ్మ వేడుకలు...



**ఎటపాక: తరంగాలు**
మండల పరిధిలోని తోట పల్లి గ్రామం లో గల శ్రీ ఆదిత్య పాఠశాల లో బుధవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు..విద్యార్థులు బతుకమ్మ లను తయారు చేసి ఆటపాటలతో అలరించినారు. ఈ సందర్బంగా పాఠశాల డైరెక్టర్ వెంకట్ మాట్లాడుతూ.. బతుకమ్మ సాంప్రదాయాల ప్రాముఖ్యత ను విద్యారులకు వివరించారు.అలాగే భవిష్యత్ లో కూడా విద్యార్థులు అందరూ ఈ సాంప్రదాయాన్ని పాటించాలని కోరారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జాతిపిత జయంతి వేడుకలు..



**భద్రాచలం: తరంగాలు**
భద్రాచలం పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ 155 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. స్థానిక మార్కెట్ సెంటర్ లో గల గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎస్కే ఆలిమ్. గౌరవ అధ్యక్షులు ఎస్కే ఉస్మాన్. ప్రధాన కార్యదర్శి ఎస్.కె ఖాసీం పాషా. సహాయ కార్యదర్శి ఎస్.కె సైరుద్దీన్. ఎండి బాబాజీ. తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా జాతిపిత మహాత్మ గాంధీ గారి జయంతి వేడుకలు



**కుత్బుల్లాపూర్ తరంగాలు**
జాతిపిత మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 డివిజన్ జీడిమెట్ల, ప్రగతి నగర్లో మహాత్మ గాంధీ విగ్రహానికి పూల మల వేసి నివాళులర్పించారు. 126 డివిజన్ జగత్గిరిగుట్ట డివిజన్ లోని మహాత్మగాంధీ రక్త దాన శిభిరంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొనారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, దమ్మని శ్రవణ్ కుమార్, అవిజె జేమ్స్, బేకు శ్రీనివాస్, రంగారావు, కోలన్ రాజశేఖర్ రెడ్డి, గణేష్, కృష్ణ రెడ్డి, నాగారాజు, సతీష్ బాబు, తదితర డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ధనం..పచ్చ ధనం..



**బూర్గం పహాడ్: తరంగాలు**
మండలంలోని సారపాక గ్రామపంచాయతీ పరిధిలో స్వచ్ఛ ధనం... పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన అడిషనల్ కలెక్టర్ విద్యా చందన సారపాక లో నిర్వహించిన శ్రమదానం లో కార్యక్రమం లో పాల్గొన్నారు. వారి తో పాటు బూర్గంపాడు మండల కాంగ్రెస్ నాయకులు బీసీ సంఘం మండలాధ్యక్షులు దాసరి సాంబ తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ చరిత్రలో మహెూన్నత వ్యక్తులు మహాత్మా గాంధీజీ

-ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్ తరంగాలు**
దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లో ఈరోజు జాతీపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించిన మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు గారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యాగ్రమాణి ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి కోట్లాదిమంది భారతీయులకు స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు అందించిన వ్యక్తి ఆ మహానీయులు గాంధీజీ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, మహేందర్ యాదవ్, పాక్స్ డైరెక్టర్ ఆర్కల జీతయ్య, సీనియర్ నాయకులు పోలీస్ గోవింద్ రెడ్డి, సంగొల్ల రమేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్ఎన్ యూఆర్ఎం లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**మహేశ్వరం నియోజకవర్గం తరంగాలు**
మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కుర్మల్ గూడ జేఎన్ఎన్ యూఆర్ఎం కాలనీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మాగాంధీ 155వ జయంతి సందర్భంగా బుధవారం గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కుల్ల జంపయ్య,హరి, రాజకుమారి,రవి,దేవయ్య,బాలు నాయక్,కవిత,భాగ్య,సంతోష్ బాబు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి సాక్షిగా జోరుగా మద్యం అమ్మకాలు..



**తరంగాలు ప్రతినిధి/ఐనవోలు:**
ఐనవోలు గ్రామంలోని బెల్టు షాపులలో మద్యం ఎరులై పారుతోంది. గాంధీ జయంతి సాక్షిగా బెల్ట్ షాపు నిర్వాహకులు విచ్చలవిడిగా మద్యం విక్రయాలు జరిపారు. అడిగేవారు.. అడ్డుకునే వారు లేకపోవడంతో బెల్ట్ షాప్ యజమానులు రెచ్చిపోతున్నారు. బెల్ట్ షాపులను అరికట్టాల్సిన సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో రోజు రోజుకు పుట్టగొడుగుల్లా కొత్త బెల్ట్ షాపులు పుట్టుకొస్తున్నాయి. అయితే ఇంత జరుగుతున్నా అధికారులకు మాత్రం ఈ విషయం తెలియకపోవడం గమనార్హం.ఎక్సైజ్ అధికారులు ఇప్పటికైనా బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి.

## నెహ్రూ నగర్ లో ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు...



**తరంగాలు /ఖాజీపేట:**
ఖాజీపేట మండలం మడికొండ 64 డివిజన్ నెహ్రూ నగర్ కాలనిలో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి.బతుకమ్మ ఉత్సవాల్లో తొలిరోజు అయిన ఎంగిలిపూల బతుకమ్మను తీరొక్క పూలతో పేర్చి మహిళలు,పిల్లలు ఉయ్యాల పాటలతో బతుకమ్మ ఆడారు.

## ఇల్లందలో ఘనంగా మహాత్మాగాంధీ జయంతి వేడుకలు...



**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట:**
గాంధీ జయంతి సందర్భంగా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ ప్రభుత్వ పాఠశాల ప్రాంగణం లోని గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్,బి అర్ ఏస్ శ్రేణులు మహాత్ముడికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ చూపిన సత్యం,ధర్మం,సహనం, అహింసా మార్గాలు ప్రతిఒక్కరూ అనుసరించాలని,గాంధీ అహింస మార్గంతోనే దేశానికి స్వాతంత్ర్యం సాధించామని,ప్రతి ఒక్కరూ మహాత్ముడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగినప్పుడే దేశం సర్వోన్నతి చెందుతుందన్నారు. సత్యం, సామరస్యం, సమానత్వం అనే సిద్ధాంతాలతోనే బాపూజీ జీవితం గడిచింది. ఆయన ఆదర్శాలు దేశ ప్రజలకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తాయి" అని గాంధీజీని గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఎద్దు సత్యనారాయణ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోశాల వెంకటేశ్వర్లు , బి అర్ ఏస్ శ్రేణులు మాజీ సర్పంచ్ పెంచాల కుమారస్వామి,కాంగ్రెస్ నాయకులు గుంటి కుమారస్వామి, గడ్డం సమ్మయ్య, దీకొండ ఉపేందర్, గ్రామ ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 2 మన జాతిపిత మహాత్మా గాంధీ 155 వ జయంతి ఉత్సవాలు



**కూకట్ పల్లి తరంగాలు**
కెపిహెచ్బి రోడ్ నెంబర్ 1 వద్ద మహాత్మా గాంధీ విగ్రహం వద్ద బండి రమేష్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి పాల్గొని మహాత్మ గాంధీ కి పూలమాలవేసి జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీ ని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని యువత డ్రగ్స్ కు చెడు అలవాట్లకు బానిస కావద్దని చెప్పారు. యువత స్వాతంత్రం తేకపోయినా తల్లిదండ్రులకు తలదించేలాగా చేయకండి జై మహాత్మా గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఫణింద్ర కుమార్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాధు ప్రతాపరెడ్డి డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ కృష్ణ రాజ్ పుత్ గంధం రాజు అరవింద్ రెడ్డి అక్బర్ మగ్గం బాయ్ పొన్నం రజిత మారుతి రేష్మ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# బాబోయ్ అనిపిస్తున్న భాగ్యశ్రీ అందాలు..



టాలీవుడ్ లో ఈ మధ్య కొత్త భామలు తెగ సందడి చేస్తున్నారు. ఇప్పటికే చాలా మంది హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చి ఓవర్ నైట్ లోనే స్టార్స్ గా మారిపోతున్నారు. అలాంటి వారిలో బాగ్యా శ్రీ ఒకరు. ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు కుర్రాళ్ళ క్రష్. మాస్ మహారాజా రవితేజ సరసన ఈ బ్యూటీ హీరోయిన్ గా చేసిన సంగతి తెలిసిందే. రవితేజ, భాగ్యశ్రీ బోర్సే జంటగా నటించిన సినిమా మిస్టర్ బచ్చన్. డైరెక్టర్ హరీశ్ శంకర్ దర్శకత్వం వహించిన ఈ సినిమా నిరాశపరిచింది. తొలి సినిమాతోనే ఈ అమ్మడు అందరి మనసులు దోచేసింది. తన అందంతో ప్రేక్షకులకు ముఖ్యంగా కుర్రకారుకు పిచ్చెక్కించింది. సినిమా రిలీజ్ కంటే ముందు విడుదల చేసిన పోస్టర్స్, సాంగ్స్, టీజర్స్ లో ఈ బ్యూటీని చూసి ఫిదా అయ్యారు ఆడియన్స్. ఉత్తరాదికి చెందిన భాగ్యశ్రీకి సినిమా ఇండస్ట్రీలో పెద్దగా అనుభవం లేదు. ఇటీవల వచ్చిన హిందీ సినిమా 'చందు ఛాంపియన్'లో హీరోయిన్ గా నటించింది అందాల తార.అంతకు ముందు యారియాన్ 2లో నటించింది ఈ వయ్యారి. తెలుగులో మిస్టర్ బచ్చన్ తో ప్రేక్షకులను పలకరించింది ముద్దుగుమ్మ. ఈ సినిమా తర్వాత ఈ భామకు వరుసగా ఆఫర్స్ వస్తున్నాయని టాక్ వినిపిస్తుంది. కాగా సోషల్ మీడియాలో సెగలు రేపుతోంది భాగ్యశ్రీ.




# దసరాకు గేమ్ ఛేంజర్ టీజర్

## సంగీత దర్శకుడు థమన్ వెల్లడి

మెగా అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సమయం రానే వచ్చింది. 'గేమ్ ఛేంజర్ టీజర్ ఎప్పుడు వస్తుందా అని వెయిట్ చేస్తున్న మెగా ఫ్యాన్స్‌కు సాలిడ్ అప్‌డేట్ ఇచ్చాడు థమన్. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్, దిగ్గజ దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. ఈ సినిమాను అగ్ర నిర్మాత దిల్ రాజు నిర్మిస్తుండగా.. థమన్ సంగీతం అందిస్తున్నాడు. అయితే ఈ సినిమాను క్రిస్మస్ కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఇప్పటినుంచే ప్రమోషన్స్ మొదలుపెట్టారు మేకర్స్. ఇందులో భాగంగానే ఇప్పటికే విడుదల చేసిన.. జరగండి జరగండి, రా మచ్చా, మచ్చా సాంగ్‌లు ఆన్‌లైన్‌లో దూసుకుపోతున్నాయి. అయితే ఈ సినిమా నుంచి టీజర్ ఎప్పుడు వస్తుందా అని అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఇదే విషయాన్ని అభిమానులు థమన్‌ను అడిగారు. దీనికి సమాధానంగా దసరా కానుకగా రాబోతుందంటూ ప్రకటించాడు. దీంతో అక్టోబర్ 12న ఈ సినిమా టీజర్ రాబోతున్నట్లు తెలుస్తుంది. భారీ బడ్జెట్‌తో రాబోతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ కథానాయికగా నటిస్తుండగా.. సునీల్, ఎస్ జే సూర్య కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



# విజయ్ దళపతి 69 టీంలోకి మమితా బైజు

కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ నటిస్తోన్న తాజా చిత్రం దళపతి 69 హెచ్ వినోథ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రం నుంచి ఏదో ఒక అప్‌డేట్ ఇస్తూ మూవీ లవర్స్, అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తున్నారు మేకర్స్. ఇప్పటికే విజయ్‌తో పూజా హెగ్డే రొమాన్స్ చేయబోతుందని తెలియజేస్తూ అప్‌డేట్ కూడా షేర్ చేశారు. మరోవైపు ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి ముందుగా వచ్చిన వార్తలే నిజమయ్యాయి ఈ చిత్రంలో ప్రేమలు ఫేం మమితా బైజు కీలక పాత్రలో నటిస్తోంది. మేకర్స్ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. ఇంకా టైటిల్ ఖరారు కానీ ఈ చిత్రం 2025 అక్టోబర్‌లో తెలుగు, తమిళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ మూవీకి మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. విజయ్ పొలిటికల్ ఎంట్రీ నేపథ్యంలో..ఇక రాజకీయాలపై ఫోకస్ పెట్టబోతున్నాడని తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ చిత్రం దళపతి కెరీర్‌లో చివరిది కాబోతుంది. కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా రానున్న ఈ మూవీ కాప్ డ్రామా నేపథ్యంలో ఉండబోతుందని టాక్ జోరుగా నడుస్తోంది. ఈ చిత్రంలో మరోసారి విజయ్ పోలీసాఫీసర్‌గా కనిపించబోతున్నాడని వార్తలు వస్తుండగా.. దీనిపై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది



# అనుష్క పెళ్లి పీటలు ఎక్కనుందా?

స్టార్ నటి అనుష్క పెళ్లి కుదిరిందా..త్వరలోనే శుభవార్త వెలువడుతుందా.. ఇప్పుడు ఇదే వార్త హాట్ టాపిక్‌గా మారింది. అక్కినేని నాగార్జున నటించిన సూపర్ సినిమాతో సిల్వర్ స్క్రీన్‌పై మెరిసింది మంగళూరు భామ అనుష్కా శెట్టి (. ఆ తర్వాత తెలుగు, తమిళ భాషల్లో స్టార్ హీరోలతో కలిసి నటిస్తూ వన్ ఆఫ్ ది లీడింగ్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. ఓ వైపు గ్లామరస్ పాత్రలు చేస్తూనే మరోవైపు నటనకు ప్రాధాన్యమున్న రోల్స్ చేస్తూ మంచి పేరు సంపాదించింది. అరుంధతి సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన ఈ భామ బాహుబలి ఫ్రాంఛైజీతో గ్లోబల్ స్టార్ డమ్ సంపాదించుకుంది.బాహుబలి తర్వాత సినిమాలు తగ్గించిన స్వీటీ మరి పెండ్లి పీటలెక్కేదెప్పుడంటూ సోషల్ మీడియాలో చాలాకాలంగా చర్చ నడుస్తుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. తాజాగా దీనికి సంబంధించిన వార్తే నెట్టింట రౌండప్ చేస్తోంది. ఈ భామ త్వరలోనే ఇక ప్రొఫెషనల్ లైఫ్‌కు బ్రేక్ ఇచ్చి వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టేందుకు రెడీ అవుతుందట. తాజా టాక్ ప్రకారం అనుష్క దుబాయ్‌కు చెందిన వ్యాపారవేత్తతో ఏడడుగులు వేయనుందట. అనుష్క కుటుంబసభ్యులు ఈ సంబంధాన్ని కుదిర్చారని, తల్లిదండ్రుల పెండ్లి ప్రతిపాదనకు అనుష్క గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసిందని వార్తలు వస్తున్నాయి. గతేడాది మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమాతో ప్రేక్షకుల ముందు కొచ్చింది అనుష్క. నవీన్ పొలిశెట్టి హీరోగా నటించిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది.

# ఓటీటీలోకి వచ్చేసిన '35 చిన్న కథ కాదు'..




ప్రియదర్శి నివేదా థామస్ విశ్వదేవ్ ఆర్ ప్రధాన పాత్రల్లో వచ్చిన తాజా చిత్రం '35 చిన్న కథ కాదు' ఈ సినిమాకు నందకిశోర్ ఇమాని దర్శకత్వం వహించగా.. రానా దగ్గుబాటి, సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మించారు. సెప్టెంబర్ 6న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు ఈ చిత్రం ఓటీటీలోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ వేదిక 'ఆహా'లో నేటి నుంచి ఈ సినిమా అందుబాటులోకి వచ్చింది. ఈ విషయాన్ని ఆహాలో ఎక్స్ వేదికగా ప్రకటించింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. తిరుపతిలో బస్ కండక్టర్‌గా పని చేస్తుంటాడు ప్రసాద్ (విశ్వదేవ్ రాచకొండ). ఆయన భార్య సరస్వతి (నివేదా థామస్). వీరికి ఇద్దరు పిల్లలు అరుణ్, వరుణ్. అయితే తన భర్త పిల్లలే ప్రపంచంగా బతుకుతుంది సరస్వతి. చిన్నవాడు చదువులో పర్వలేదు కానీ పెద్దోడు అరుణ్‌కి మాత్రం లెక్కలు అంటే భయం. అవి అసలే అర్థం కావు. సున్నాకి ఏమీ విలువ లేనప్పుడు దానిపక్కన ఒకటి వచ్చి నిలబడితే పది ఎందుకవుతుందని లెక్కల మాస్టారు చాణక్య (ప్రియదర్శి)నే అడుగుతుంటాడు అరుణ్. ప్రాథమిక అంశాలనే ప్రశ్నిస్తే మిగిలేది జీరోనే అంటూ అరుణ్‌కి జీరో అని పేరు పెట్టి చివరి బెంచీకి పంపిస్తాడు. వరుణ్‌కు లెక్కలు రాకపోవడం వలన అతడిని ఫెయిల్ చేస్తాడు చాణక్య. దీంతో తన తమ్ముడు వరుణ్ క్లాస్‌లోనే కుర్చుంటాడు అరుణ్. అరుణ్ పాస్ అయ్యి స్కూల్ కంటిన్యూ అవ్వాలంటే లెక్కల్లో 35 మార్కులు తెచ్చుకోవాలి. ఈ క్రమంలో ఇంట్లో వాళ్లు అరుణ్‌ను మందలించగా.. ఇంటి నుంచి పారిపోతాడు. అయితే కొడుకు ఇంటి నుంచి వెళ్లిపోతే.. అతడి తల్లి పడే ఆవేదన ఎలా ఉంటుంది. అరుణ్ లెక్కల పరీక్ష పాస్ అయ్యాడా లేదా అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana

**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**